ప్రజాశక్తి
సోమవారం 14 ఆగస్టు 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా





నిబంధనలకు తూట్లు



కంచికచర్లలో జాతీయ రహదారి పక్కన వెలసిన అనధికార లే అవుట్...

ప్రజాశక్తి-కంచికచర్ల: రాజు తలుచుకుంటే డబ్బుకు కొదవలేదన్నట్లు ఉంది రియల్ ఎస్టేట్ వ్యాపారం. చట్టాలు చేసిన ప్రజాప్రతినిధులు, చట్టాలను అమలు చేయాల్సిన అధికారులు ఒక్కటై నిబంధనలకు తూట్లు పొడిచే వ్యాపారులకు సహకరించడం వల్ల ప్రభుత్వాదాయానికి కోట్లల్లో గండి పడుతోంది. కంచికచర్లలో జాతీయ రహదారి పక్కన ఎలాంటి అనుమతులూ లేకుండా రియల్ ఎస్టేట్ వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. కంచికచర్ల నుండి విజయవాడ వెళ్లే రోడ్డులో గ్రామం నడిబొడ్డున ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాటు చేశారు. అందులో రోడ్డు వేసి కేవలం పది రోజుల్లోనే రూ.25 కోట్ల వ్యాపారం సాగించినట్లు విశ్వసనీయ సమాచారం. జాతీయ రహదారి పక్కన సుమారు 4.59 ఎకరాల భూమి గతంలో టుబాకో కంపెనీ పేరుతో ఉంది. సుమారు మూడేళ్ల క్రితం అందులో ఉన్న కట్టడాలను (మిగతా 6లో)

కంచికచర్లలో అనధికార లేఅవుట్లు

'రియల్' అక్రమాలకు ప్రజాప్రతినిధుల అండ

కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం



గన్నవరం నుంచే పోటీ చేస్తా : యార్లగడ్డ

7లో

నేడు స్పందన రద్దు

ప్రజాశక్తి-విజయవాడ : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతీ సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని ఈ నెల 14న రద్దు చేస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఈనెల 15వ తేదీన ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల విధుల్లో నిమగ్నమై ఉన్నందున తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రెవెన్యూ డివిజనల్, మండల స్థాయిలో నిర్వహించే స్పందన కార్యక్రమాలను కూడా రద్దు చేశామని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

జెండా పండుగకు ఏర్పాట్లు

- ఐజిఎంసి స్టేడియంలో ట్రయల్ రన్స్
- ఉన్నతస్థాయి అధికారుల పరిశీలన



...వార్త 3లో



ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిసిఎల్‌ఎ కమిషనర్ సాయిప్రసాద్, ప్రభుత్వ అదనపు కార్యదర్శి ముత్యాలరాజు, కలెక్టర్ డిల్లీరావు

విజయవాడలో శరవేగంగా అభివృద్ధి పనులు

- 14, 15 ఆర్థిక సంఘాల నిధులతో మౌలిక సదుపాయాల కల్పన
- వీఎంసి చీఫ్ ఇంజినీర్ ప్రభాకరరావు

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు చీఫ్ ఇంజినీర్ (సిఇ) ఎం.ప్రభాకరరావు చెప్పారు. 14, 15 ఆర్థిక సంఘాల నిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు, జనరల్ ఫండ్ తదితర నిధులతో పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కొన్ని పూర్తయ్యాయని, మరికొన్ని పనులు జరుగుతున్నాయని, ఇంకొన్ని టెండర్ల దశలో ఉన్నాయని తెలిపారు. నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి గురించి ఆయన 'ప్రజాశక్తి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న : అభివృద్ధి పనుల గురించి వివరించగలరు?

జవాబు : ప్రధానంగా రహదారుల దగ్గర నుంచి మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంక్‌ల నిర్మాణం, పైప్‌లైన్లు, మరుగుదొడ్లు, పార్కులు, అర్బన్‌హెల్త్ సెంటర్లు, కాంపౌండ్ వాల్స్, ఆఫీసు బిల్డింగ్, స్టేడియం, ఎయిర్‌పోర్టు కారిడార్, బందర్ రోడ్డు ఫుట్‌పాత్ ఆధునీకరణ పనులు, డంపింగ్ యార్డులోని ఎక్సెల్‌ప్లాంట్ తదితర అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.



ప్రశ్న : 14, 15 ఆర్థిక సంఘాల ద్వారా వచ్చిన నిధులు ఎన్ని?

జవాబు : 14వ ఆర్థిక సంఘం నుంచి రూ.30 కోట్లు బ్యాలెన్స్ నిధులు వచ్చాయి. అలాగే 14వ ఆర్థిక సంఘం గత ఐదేళ్ల కాలానికి సంబంధించి వచ్చిన రూ.340 కోట్లు వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు అయ్యాయి. ప్రస్తుతం రెండు సంవత్సరాల నుంచి 15వ ఆర్థిక సంఘం నుంచి మంజూరైన రూ.62 కోట్లు చేసిన వివిధ వర్క్సుకు సర్దుబాటు జరిగింది.

ప్రశ్న : ఈ నిధుల ద్వారా ఏ వర్క్సు చేపట్టారు?

జవాబు : నగరంలోని కొండ ప్రాంత ప్రజల పెరుగుతున్న అవసరాల రీత్యా నాలుగు రిజర్వాయర్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఏడెనిమిది మాసాల్లో వీటి పనులు పూర్తి అవుతాయి. లారీ స్టాండ్ వద్ద,



రామలింగేశ్వర్‌నగర్, సర్కిల్-2 పరిధిలో రిజర్వాయర్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఒక్కో రిజర్వాయర్ నిర్మాణం అంచనా వ్యయం రూ.మూడు నుంచి నాలుగు కోట్ల వరకు ఉంటుంది. అలాగే వాటర్ పైప్‌లైన్ల నిర్మాణం కూడా జరుగుతుంది.

ప్రశ్న : సింగ్‌నగర్ ఎక్సెల్‌ప్లాంట్ వద్ద జరుగుతున్న పార్కు అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయి?

జవాబు : పది ఎకరాల విస్తీర్ణంలో రూ.10 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పార్కుకు 14వ ఆర్థిక సంఘం నుంచి రూ.4 కోట్లు ఖర్చుతో కాపౌండ్ వాల్, లైటింగ్, గ్రావెల్ తోలడం జరిగింది. 15వ ఆర్థిక (మిగతా 6లో)

18న కలెక్టరేట్ల వద్ద నిరసనలు

- 25న విజయవాడ ధర్నాచౌక్‌లో ధర్నా
- మినిమమ్ టైమ్ స్కేల్ రాష్ట్ర జెఎసి తీర్మానం

ప్రజాశక్తి-విజయవాడ

సీనియారిటీ ప్రాతిపదికన మినిమమ్ టైమ్ స్కేల్ (ఎన్‌ఎంఆర్/దినసరి వేతన/పార్ట్‌టైమ్) సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని, లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మినిమమ్ టైం స్కేల్ రాష్ట్ర జెఎసి హెచ్చరించింది. మినిమమ్ టైమ్ స్కేల్ రాష్ట్ర జెఎసి కార్యవర్గ సమావేశం ఆదివారం స్థానిక బాలోత్సవ్ భవన్‌లో జరిగింది. ఈ నెల 18న రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టి, జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయాలని, ఈ నెల 25న విజయవాడ ధర్నా చౌక్‌లో రాష్ట్రస్థాయి ధర్నా నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. ఈ సందర్భంగా జెఎసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.సురేష్, కె.శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం సీనియారిటీకి ప్రాధాన్యతనిస్తూ మొదటి దశలోనే మినిమమ్ టైమ్ స్కేల్ సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించినట్లు ఎపిలోనూ చేయాలని డిమాండ్ చేశారు. మూడు దశాబ్దాల తరువాత సర్వీసుల క్రమబద్ధీకరణపై విధానపరమైన నిర్ణయం వెలువరించిన సిఎం జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అయితే సీనియారిటీ ప్రాతిపదికన కాకుండా, వారి కంటే పది సంవత్సరాల జూనియర్స్ అయిన కాంట్రాక్ట్ సిబ్బంది సర్వీసులను (మిగతా 6లో)



మాట్లాడుతున్న శ్రీనివాస్

కేకే వృద్ధాశ్రమంలో జతిన్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలంలోని మాగల్లు కేకే వృద్ధాశ్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దర్శి నాగమల్లేశ్వరరావు (చంటి) కుమారులు జన్మదిన వేడుకలు ఆదివారం నిర్వహించారు. వృద్ధుల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్న వితరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఆశ్రమ నిర్వాహకులు, పార్లమెంట్ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ కరిముల్లా, సీరియల్ టిడిపి నాయకులు కొండూరు వెంకటరమణ, పులవర్తి కోటి తదితరులు పాల్గొన్నారు.

ఏడో వార్డులో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో నిర్మించిన రోడ్లకు వైసిపి ప్రభుత్వం కనీసం డ్రైన్లు కూడా కట్టలేదని శ్రీరాం రాజగోపాల్ అన్నారు. పట్టణంలోని 7వ వార్డ్ తొర్రగుంట పాలెం మొదటి వీధిలో స్థానిక తెదేపా నేతలతో కలిసి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లిన శ్రీరామ్ రాజగోపాల్‌కి ప్రజలు వారి సమస్యలు తెలిపారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ తాగునీటి సమస్య అధికంగా ఉందని, చిత్తశుద్ధి ఉంటే తక్షణమే డ్రైన్లు నిర్మాణం చేపట్టాలని, తాగునీటి సమస్య తీర్చాలని లేనిచో రానున్నది తెలుగుదేశ ప్రభుత్వమని ప్రజల సమస్యలన్నీ కచ్చితంగా పరిష్కారం చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణపార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శిమైనేని రాధా, కౌన్సిలర్లు పేరం సైదేశ్వరరావు, గొట్టె నాగరాజు, ఎస్‌టి సెల్ నాయకులు మొగిలి శ్రీనివాసరావు, ఏడవ వార్డు తెదేపా నాయకులు యామర్తి బోస్ యాదవ్ పాల్గొన్నారు.



బహుమతులిస్తున్న సామినేని ఉదయభాను

బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో వైయస్సార్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సౌత్ ఇండియా ఛాంపియన్‌షిప్ పోటీల్లో యూత్ స్పోర్ట్స్ రిక్రియేషనల్ ట్రోఫీని గెలుపొందిన విజేతలకు శనివారం రాత్రి బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలను ఆయన అభినందించారు.

అన్నదానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని కోదాడ రోడ్డులోని పుట్ట బజార్‌లో వేంచేసియున్న శ్రీకలకత్తా కాళీమాత విశ్వరూప శివ దుర్గా భవాని అమ్మవారికి ఆదివారం అర్చకులు తానూరి శ్రీను నిమ్మకాయలు దండలు, రంగు రంగుల పూల దండలు అలంకరణతో విశేష పూజలు నిర్వహించారు. ధూపదీప నైవేద్యాలు సమర్పించి, ఆలయంలో అమ్మవారి దీక్షాస్వాములు చెక్క భజనలు నిర్వహించారు. అనంతరం ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన చిలుకూరి హరికృష్ణ, శిరీషా దంపతులు శ్రీ కలకత్తా కాళీమాత విశ్వరూప శివ దుర్గా భవాని అమ్మవారి మెడలో అలంకరణకు 30 వేల రూపాయలు విలువచేసే వెండి పుష్పమాలను అర్చకులు తానూరి శ్రీనుకు అందజేసినారు.

'మహిళా పోలీసులకూ రక్షణ లేదు'

ప్రజాశక్తి - నందిగామ : అనంతపురం జిల్లాలోని వైసిపీ కార్యకర్తలు ఎస్.ఈ.బి పోలీస్‌స్టేషన్‌పై చేసిన దాడిని టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ నాయకురాలు మన్నే కళావతి ఖండించారు. ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ వైసిపి నాయకులు అక్రమ మద్యం రవాణా చేస్తూ పట్టుబడ్డారని, కొంతమంది వైసిపి నాయకులను అరెస్టు చేస్తే, పోలీసులపై దాడి చేసి అక్కడ మహిళా కానిస్టేబుల్‌పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. జగన్ పాలనలో పోలీసులకు కూడా రక్షణ లేకుండా పోయిందన్నారు. రాధమ్మ అనే కానిస్టేబుల్‌పై దాడి చేస్తే ఆమె కేసు పెడితే కేసు వాపసు తీసుకోమని వైసిపి నాయకుల నుండి ఒత్తిడి తెచ్చారని, ఆమె కన్నీరు పెట్టుకొని బాధపడే పరిస్థితికి జగన్ తీసుకువచ్చారన్నారు.


కళావతి

ఉత్సాహంగా 2కె రన్

ప్రజాశక్తి - భవానీపురం : రానున్న ఎన్నికలలో వెలంపల్లి గెలుపునకు పార్టీశ్రేణులు కృషి చేయాలని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు జన్మదినాన్ని పురస్కరించుకొని పశ్చిమ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో పశ్చిమ అభివృద్ధికై వాక్ విత్ వెలంపల్లి 2కె మారథాన్‌ను స్థానిక భవానీపురంలో గల క్రాంబ్వే రోడ్ నందు ఘనంగా నిర్వహించారు. వాక్ మధ్యలో వైయస్సార్ పార్క్‌లో ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం కేక్‌ను కట్ చేశారు. ఈ వాక్‌లో వెలంపల్లితో పాటు మంత్రి జోగి రమేష్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శైలజా రెడ్డి, తూర్పు నియోజకవర్గ వైసీపీ పార్టీ ఇంచార్జ్ దేవినేని అవినాష్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని వెలంపల్లితో నడిచారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ తన స్నేహితుడైన వెలంపల్లి రెండుసార్లు ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా, గెలుపొందారని రానున్న ఎన్నికలలో మూడో సారి అత్యధిక మెజారిటీతో గెలుపొందనున్నారని అన్నారు. శాసనసభ్యులు మల్లాది విష్ణు మాట్లాడుతూ ఈ నెల 15న సోదరుడు వెలంపల్లి జన్మదినం సందర్భంగా 2కె మారథాన్‌లో వేలాదిమంది పాల్గొనడం సంతోషదాయకమన్నారు. శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నా పుట్టిన రోజు సందర్భంగా పార్టీ శ్రేణులు, ఆర్యవైశ్య ప్రముఖులు అందరూ నిర్వహించిన 2కె మారథాన్ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ బండి పుణ్యశీల, దుర్గ గుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.


వెలంపల్లి జన్మదిన వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి జోగిరమేష్

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి- వీరులపాడు : మండలంలో అల్లూరు గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ ఎస్‌సి కమిషనర్ చైర్మన్ విక్టర్ వరప్రసాద్ పాల్గొని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీరులపాడు మండల వైస్ ఎంపిపి ఆదాము జై భీమ్ అంబేద్కర్ సీనియర్ నాయకులు దాసరి కృష్ణ కవి రచయిత తంగిరాల సోనీ నాగార్జున యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ చల్లపల్లి స్వరూపరాణి తదితరులు పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ రాజ్యాంగం విలువల కుల రహిత సమాజం ఏర్పాటు చేయాలని అందరికీ సమాన హక్కులు ఏర్పాటు చేశారని నేటి పాలకులు రాజ్యాంగంలో కల్పించే హక్కులు పూర్తిగా విచ్ఛిన్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చల్లపల్లి స్వరూప రాణి మాట్లాడుతూ అంబేద్కర్ కల్పించిన హక్కులను మార్చి మత రాజ్యాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రంలో పరిపాలిస్తున్న నాయకులు ప్రయత్నిస్తున్నారన్నారు. ముందుగా అల్లూరు గ్రామంలో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు ప్రదర్శనకు వెళ్లి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు వీర్లపాడు పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.


అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన విక్టర్ వరప్రసాద్

ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని ధర్నా

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ డివిఆర్ కాలనీ 18వ వార్డులో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని, వైసిపి నాయకులు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. నందిగామ డివిఆర్ కాలనీ 18వ వార్డులో వాటర్ ట్యాంకుల వద్ద ఉన్న ఖాళీ స్థలంలో తక్షణమే పాఠశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చిన్నారులు విద్యార్థులు ఆదివారం ధర్నా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి గోపీనాయక్ మాట్లాడుతూ నందిగామ డివిఆర్ కాలనీలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అత్యధికంగా ఉన్నారని, కాలనీలో నివసిస్తున్న విద్యార్థులకు పాఠశాల లేకపోవడంతో 4కిలో మీటర్ల దూరం వెళ్లి చదువుకోవలసి వస్తుందని తెలిపారు. హైవే రోడ్డు ఎక్కడం వల్ల రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో డివిఆర్ కాలనీ పాఠశాల ఉండేదని ప్రభుత్వం ఆ పాఠశాలను రద్దు చేయడం వల్ల విద్యార్థులు దూర ప్రదేశానికి వెళ్లి చదువుకోవాల్సి వస్తుందని కావున తక్షణమే డివిఆర్ కాలనీలో పాఠశాల నిర్మించాలని డిమాండ్ చేశారు. పాఠశాల నిర్మిస్తున్నామని పేరుతో అక్కడ ఉన్న గుడిని కూల్చివేశారని, దీనితో పాటు తక్షణమే పాఠశాల నిర్మించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు ధర్నా చేశారు. పెద్ద సంఖ్యలో డివిఆర్ కాలనీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు షేక్.హుసేన్, షేక్.అనీఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.



నందిగామ డివిఆర్ కాలనీలో ధర్నా చేస్తున్న విద్యార్థులు

'ప్రతిజ్ఞ' రచయిత పైడిమర్రికి నివాళి

ప్రజాశక్తి - తిరువూరు : పైడిమర్రి వెంకట సుబ్బారావు రాసిన భారతదేశం నా మాతృభూమి ప్రతిజ్ఞ విద్యార్థులలో దేశభక్తి, సోదర భావం వంటి లక్షణాలను పెంపొందించడానికి దోహదపడుతుందని తెలుగు భాషా వికాస సమితి అధ్యక్షుడు టి.ఉమామహేశ్వరరావు, తిరువూరు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.రఘునందన్ అన్నారు. తిరువూరు గ్రంథాలయంలో ఆదివారం పైడిమర్రి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారిరువురు పైడిమర్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పైడిమర్రి రాసిన భారతదేశం నా మాతభూమి ప్రతిజ్ఞ మానవ సంబంధాలను మెరుగు పరుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.రాంప్రదీప్, ఏ.శారద, విజయ భాను, గ్రంథాలయ అధికారిణి కె.పద్మావతి, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


పైడి మర్రి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కిరణ్‌ను పరామర్శించిన గన్నే

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం గ్రామానికి చెందిన జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ కిరణ్ కుమార్ రెడ్డిని పరామర్శించి రెండు లక్షల ఆర్థిక సహాయం చేసి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు కార్యదర్శి జానాలపాటి వేణుగోపాల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఉయ్యూరు రత్నారెడ్డి, మాజీ మండల తెలుగు యువత అధ్యక్షులు పాలంకి సురేష్ రెడ్డి, ఉయ్యురు బొర్రా రెడ్డి, కీర్తి రాయిగూడెం నాయకులు జమలయ్య మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ నిలిపివేత...

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పరిధిలోని 11 కెవి విద్యుత్ లైన్‌లోని గాంధీ బొమ్మ ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా భవానీపురం బ్యాంకు సెంటర్, సుధాకర్ మెడికల్ షాప్ రోడ్డు, గాంధీ బొమ్మ రోడ్, చర్చ్ రోడ్, కోళ్ళఫారం రోడ్, డాల్ఫిన్ బార్ రోడ్ మరియు ఆర్.టి.సి వర్క్ షాప్ రోడ్ ప్రాంతాలలో ఈనెల 14వ తేదీ సోమవారం ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల వరకూ (2 గంటల) పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడునని విజయవాడ టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వి.సుధాకర్ ఆదివారం ఓ ప్రకటన లో తెలిపారు. కావున వినియోగ దారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

విరాళంగా బంగారు బహూకరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ అమ్మవారికి అలంకారం నిమిత్తం ఆదివారం శ్రీనివాసనగర్, కాకినాడకు చెందిన డి. రామప్రసాద్‌రావు, లలిత 20 గ్రాముల బరువు గల బంగారు సూత్రాలను ఆలయ అధికారు లను కలిసి దేవస్థానానికి విరాళంగా అంద జేశారు. ఆలయ అధికారులు వీరికి శ్రీ అమ్మ వారి దర్శనము కల్పించగా, వేద పండితులు వేదాశీర్వచనం చేసి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

గ్రంథాలయంలో 'చదవడం మాకిష్టం'

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రథమశ్రేణి గ్రంథాలయంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న 'చదవడం మాకిష్టం' కార్యక్రమంలో భాగంగా ఆదివారం విద్యార్థినులతో స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న అమరవీరుల పుస్తకాలు చదివించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు దేశభక్తి గేయాలపై, డాన్స్ పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆగస్టు 15 నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేస్తామని గ్రంథాల అధికారి తెలిపారు.


మందులు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

వైద్య శిబిరం

ప్రజాశక్తి వత్సవాయి : మండల కేంద్రంలోని మేఘ శ్రీ హాస్పిటల్‌లో సీయోను పెంతెకోస్తు సహవాసము సౌజన్యంతో బీపీ, షుగర్ ప్రత్యేక క్యాంప్ ఆదివారం ప్రారంభించారు. ఈ క్యాంపును బిషప్ రాజారత్నం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో చాలా మంది అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడు తున్నారన్నారు. మనం తీసుకునే ఆహారం, పాటించే జీవనశైలి ఇలా కారణం ఏదైనా రకరకాల జబ్బులు బారిన పడుతున్నారన్నారు. వాటిలో బీపీ, షుగర్‌లు చాప కింద నీరులా దేశంలో పాకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియో గించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మేఘ శ్రీ హాస్పిటల్ ప్రముఖ జనరల్ వైద్యులు టి.పవన్‌కుమార్, సాయికుమార్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు పరీక్షించి నెలకు సరిపడా మందులను కేవలం రూ.100కే ఇస్తున్నట్లు తెలిపారు. వీటితో ఇతర వ్యాధులకు సంబంధించిన వైద్య సేవలు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు నిర్వాహకులు కుప్పల నిఖిల్ మాగి ముఖేష్, సాగరపల్లి అమర్నాథ్ క్యాంపు సహాయకులు షేక్ బాషా, యంగల గిరి, పండగ గోపి ఎం.ఇవాంజెలిన్, నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
సోమవారం 14 ఆగస్టు 2023

పక్కా ప్రణాళికతో వైద్యురాలి హత్య

- ఇంటెలిజెన్స్, సాంకేతిక ఆధారాలతో దొరికిన నిందితులు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ప్రాణం పోయాల్సిన వైద్యుడు, వైద్యురాలైన సొంత భార్యను డ్రైవర్‌తో కలిసి అతి కిరాతకంగా హత్య చేసిన కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. సంచలనం సష్టించిన డాక్టర్ రాధ హత్యకేసులో ముఖ్య సూత్రధారి, నిందితుడైన భర్త వేసిన ప్రణాళిక, అమలు తీరు కరుడు గట్టిన హంతకుడికి ఏమాత్రం తీసి పోని రీతిలో ఉంది. విచారణలో నిందితుడు చెప్పిన విషయాలు విని నిర్ఘాంత పోవడం పోలీసుల వంతైంది. దంపతులు ఇద్దరూ డాక్టర్లు కావటంతో స్థానికంగా వెంకటేశ్వర తల్లీ పిల్లల ఆసుపత్రిని నిర్వహిస్తున్నారు. భవనం గ్రౌండ్ ఫ్లోర్లో ఔట్ పేషంట్స్, మొదటి అంతస్తులో ఇన్ పేషంట్స్ కొరకు రూములు, రెండవ అంతస్తులో నివాసం కొరకు వినియోగిస్తున్నారు. అయితే డాక్టర్ మాచర్ల రాధ జూలై 25 వ తేదీ నివాసముంటున్న 2 వ అంతస్తులో హత్యకు గురయ్యారు. ఈ కేసులో ఆమె భర్త మాచర్ల లోక్ నాథ మహేశ్వరరావు, డ్రైవర్ స్ఫూర్తి అలియాస్ మధులను నిందితులుగా తేల్చి పోలీసులు 11 వ తేదీ శుక్రవారం అరెస్టు చేసి శనివారం కోర్టులో హాజరుపరిచారు. ఇద్దరికీ న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించడంతో పోలీసులు జిల్లా జైలుకు తరలించారు.

ఎలాంటి సాక్ష్యాధారాలు దొరక కుండా జాగ్రత్తలు : హత్య జరిగిన తర్వాత ఘటనా స్థలంలో ఎలాంటి సాక్ష్యాధారాలు దొరకలేదు. ఫలానా వ్యక్తి చంపాడని ఇటు కుటుంబ సభ్యులు అటు ఆసుపత్రి సిబ్బంది అనుమానాలు వ్యక్తం చేయలేదు. అయితే సంఘటన స్థలానికి చేరుకున్న దర్యాప్తు అధికారులు ఆరోజు జోరుగా వర్షం కురుస్తుండటంతో దొంగతనం చేసేందుకు ఎవరూ రారని, వచ్చినా ఇంట్లో ఉన్న విలువైన నగలు, నగదు వదిలి వెళ్ళారని నిర్ధారణకు వచ్చారు. ఇదే కోణంలో దర్యాప్తు ప్రారంభించి పోలీసులు హత్య జరిగిన సమయంలో ఇంట్లో 8 కిలోల బంగారం, రూ 50 లక్షల నగదు ఉందని వాటిని ముట్టు కోకుండా కేవలం హత్య చేసి, ఒంటిపై ఉన్న నగలు (చేతి ఉంగరాలు, చెవి దిద్దులు మినహా) మాత్రమే తీసుకెళ్లడం అనేక అనుమానాలకు తావిచ్చింది. నిందితులు దర్యాప్తులో భాగంగా పోలీసులు తీసుకొచ్చే కుక్కలను ఏమర్చటానికి మతురాలిపై కారం చల్లి జాగ్రత్తలు తీసుకున్నా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆధారాలు సేకరించి కేసును పోలీసులు ఛేదించారు. ఘటనా ప్రాంతంలోని సెల్‌టవర్ల ఇన్‌కమింగ్, ఔట్‌గోయింగ్ కాల్స్‌ను పోలీసులు విశ్లేషించారు. టవర్ డంప్ విశ్లేషణలో 12 ఫోన్ నెంబర్లు అనుమానాస్పదంగా కనిపించాయి. వీటి నుంచి ఇన్‌కమింగ్, ఔట్ గోయింగ్ కాల్స్ ఎక్కువగా ఉన్నట్లు బయట పడింది. ఇందులో ఓ నంబర్‌ను డాక్టర్ మహేశ్వరరావు నంబరుగా తేలింది. దీని నుంచి డ్రైవర్ మధు నంబరుకు ఆ రోజు ఉదయం నుంచి రాత్రి వరకు పదేపదే కాల్స్ వచ్చిన్నట్లు గుర్తించారు.

ఆసుపత్రిలో పని చేయని సీసీ కెమెరాలు : హత్య చేయాలని మూడు నెలల ముందే మహేశ్వరరావు పథకం రచించారు. దీనికి తగ్గట్లుగా ఆసుపత్రిలో సీసీ కెమెరాల్లో సాంకేతిక సమస్య తలెత్తి పని చేయకపోయినా మరమ్మతులు అవసరం లేదని డాక్టర్ చేయించలేదు.

కోడలి ప్రసవానికి వెళ్తే ఇప్పట్లో రాదు : జులై 26న డాక్టర్ రాధ పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో ఉన్న తన కోడలు ప్రసవానికి వెళ్లేందుకు సిద్ధమైంది. ఆమె వెళ్తే ఇప్పట్లో రాదని గ్రహించి మళ్ళీ చాలాకాలం వేచి ఉండాల్సి వస్తుందని, 25 వ తేదీనే ఆమెను హత్య చేయాలన్న పథకాన్ని అమలు చేశారు.

పోలీసు కుక్కలే పసిగట్టలేక పోయాయి : హత్య జరిగిన తరువాత దర్యాప్తు చేస్తున్న అధికారులతో పోలీసు కుక్కలే పసిగట్టి లేకపోయాయి. ఇక పోలీసులు ఏమి పసిగడతారు అంటూ డాక్టర్ వ్యాఖ్యానించాడు. భార్య మరణించిందన్న బాధ, ఆవేదన అతనిలో ఏమాత్రం కనబడలేదు. డైనింగ్ టేబుల్ పై కూర్చుని స్విగ్గీ, జమోటోలలో ఫుడ్ ఆర్డర్లు చేస్తూ, పోలీసు అధికారులతో సీన్ ఆఫ్ ఆఫెన్స్ రీకన్‌స్ట్రక్షన్ చేస్తూ బిజీగా గడిపాడు. పక్కాగా ఆధారాలు లేకుండా హత్య చేశాను, కేసు ఎలా చేధించారని డాక్టర్ మహేశ్వరరావు పోలీసులను ప్రశ్నించడం కొసమెరుపైంది.

సీసీ కెమెరాలో దృశ్యాలు నమోదు : ఆసుపత్రి పక్కన ఉన్న సీసీ కెమెరాలో ఆరోజు నిందితులు డాక్టర్ మహేశ్వరరావు, డ్రైవర్ మధులు సాయంత్రం 5.45 గంటల సమయంలో ఇంట్లోకి వెళ్తున్న దశ్యాలు నమోదు అయ్యాయి. హత్య జరిగిన తర్వాత డాక్టర్ లిఫ్ట్ ద్వారా, మధు మెట్ల గుండా కిందకు దిగడం కూడా రికార్డు అయింది. ఆసుపత్రికి కిలోమీటరు దూరంలో ఓ సీసీ కెమెరాలో డ్రైవర్ మధు కదలికలు కనిపించాయి. జోరు వర్షంలో హడావుడిగా డాక్టర్ స్కూటీపై వెళ్ళి సూపర్ మార్కెట్‌లో 1/2 కిలో కారం ప్యాకెట్ కొనుగోలు చేసిన క్లూ ఆధారంగా దర్యాప్తు సాగింది. ఆసుపత్రిలో ప్రతి అంతస్తుకు ప్రత్యేకంగా వైఫై రూటర్లు ఉన్నాయి. వీటికి అనుసంధానమైన డాక్టర్, డ్రైవర్ ఫోన్ల వివరాలను పరిశీలించగా హత్య జరిగిన సమయంలో రెండో అంతస్తులోని రూటర్‌కు అనుసంధానం అయినట్లు బయటపడింది. ఆ తర్వాత కింది అంతస్తులోని వైఫైకు రాత్రి 10.30 గంటల వరకు డాక్టర్ ఫోన్ కనెక్ట్ అయినట్లు వెలుగు చూసింది. ఎప్పటి నుంచో డాక్టర్ ఇంట్లో మధు పనిచేస్తూ ఆ కుటుంబానికి అత్యంత నమ్మకస్థుడుగా ఉన్నాడు. తొలుత డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని సుదీర్ఘంగా విచారించారు. ఆధారాలను పోలీసులు మధుకు చూపించిన తర్వాత కానీ హత్య చేసిన తీరును వివరించలేదు. ఇద్దరం కలసి చంపేమని వెల్లడించాడు. సాయంత్రం 5.55 గంటల నుంచి 6.02 గంటల మధ్య జరిగిందని ఇంటరాగేషన్‌లో చెప్పాడు. ఆ వివరాల ఆధారంగా డాక్టర్ మహేశ్వర రావును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. తొలుత నోరు విప్పలేదు. తప్పించుకునేందుకు డాక్టర్ ప్రొఫెషనల్ కిల్లర్ మర్డర్ చేసినట్లు సీన్ సష్టించే ప్రయత్నించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. భార్యను హత్య చేసిన అనంతరం నేరుగా కింద ఉన్న తన ఓపి రూంలోకి వచ్చి, ఏమీ జరగనట్లు వచ్చిన ఔట్ పేషెంట్స్ చికిత్స చేస్తూ, హత్యతో తనకు సంబంధం లేదని నిరూపించు కునేందుకు తీవ్రంగా తాపత్రయపడ్డారు. ప్రతి రోజు 8 గంటలకు ఓపి ముగించుకుని వెళ్ళే ఆయన గూగుల్ సెర్చ్ ఇంజిన్‌లో వివిధ అంశాలపై అన్వేషిస్తూ సమయం రాత్రి 10.30 గంటల వరకు గడిపారు. తాను అంతర్జాలానికి అనుసంధానమై ఉన్నానని ఎలిబీ సష్టించుకునేందుకే ఇదంతా చేసినట్లు గుర్తించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న సమయంలోనూ డాక్టర్ ఆ డేటా ప్రింట్ తీసుకొచ్చి దాని ఆధారంగా నమ్మించేందుకు ప్రయత్నించాడు. ఎవరు హత్య చేశారు అన్నదానిపై ఒక నిర్ధారణకు వచ్చిన పోలీసులు ఎందుకు చంపారు అన్న దానిపై దర్యాప్తు చేయాల్సి ఉంది. దీంతో డాక్టర్‌ను కస్టడీ పిటిషన్ వేసి మళ్లీ అదుపులోకి తీసుకొని మరింత లోతుగా విచారించే యోచనలో పోలీసులు ఉన్నారు. మొత్తంగా సాంకేతిక ఆధారాలతో కేసును పోలీసులు ఛేదించడంలో సఫలీకతులు అయ్యారు.


హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న పోలీసులు (ఫైల్)

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం


గురువులతో పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి-గుడివాడ : ఏరా.. ఏం చేస్తున్నావ్.. ఎలా ఉన్నావ్...ఎక్కడ ఉంటున్నావ్... అని తోటి విద్యార్థులు, మాస్టారూ బాగున్నారా.. అని గురువుల్ని ఆప్యాయంగా శిష్యుల పలకరింపులతో అపూర్వ కలయిక ఆధ్యాంతం ఉత్సాహంగా కొనసాగింది. 45 క్రితం పదోతరగతిలో విద్యను అభ్యసించిన సహచరులు, విద్యా బోధన చేసిన గురువుల పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య(ఏజికె) మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 1977-78 పుర్వవిద్యార్థుల కలయిక ఆదివారం ఏజికె ఎంహెచ్ స్కూల్ వేదికగా నిలిచింది. విద్యార్థులు ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ఆటపాటలతో అపూర్వ కలయికకు వన్నె తెచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు తమకు విద్యా బుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలకు అధిరోహించేందుకు దోహదపడిన గురువు లకు పాదాభివందనాలు చేసి ఆశీర్వచనాలు తీసు కున్నారు. విద్యార్థులు తమ తోటి సహచరుల మంచి చెడులను అడిగి తెలుసుకున్నారు. 45 ఏళ్ళ తరువాత కలిసిన తాము తిరిగి విడిపోతున్నామనే బాధ పూర్వ విద్యార్థుల కళ్లల్లో స్పష్టంగా కనిపించింది. ప్రతి ఏడాది ఏదో ఒక సందర్భంలోనైనా అందరూ కలవాలి అనే ఆలోచన ప్రతి ఒక్కరి మనుసుల్లోనూ మెదిల్లింది. దీనికి కార్యరూపణ దాల్చేందుకు సంసిద్దులు అవుదామని నిర్ణయం తీసుకున్నారు.



కొండాలమ్మకు వెండి తల హారతి బహూకరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండ లమ్మ అమ్మవారికి మచిలీ పట్నం కు చెందిన ఆర్‌విఎస్ మురళీధర్ సజన కుమారి దంపతులు 1200 గ్రాముల విలువైన వెండి నక్షత్ర హారతి, సర్ప హారతులను ఆదివారం దేవస్థాన కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబుకు అందజేశారు. అలాగే అమ్మవారి దర్శనం చేసుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి సుమారు 25 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పాల పొంగళ్ళు సమర్పించి వారి యొక్క మొక్కుబడులను తీర్చుకున్నారు. అమ్మవారి దేవస్థానానికి విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా దర్శనం చేసుకోనుటకు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి ఏర్పాట్లు పరిశీలించారు.

ఆర్‌టిఐ ప్రెసిడెంట్‌గా కమలాకర్ నియామకం



ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక మండల పరిధిలోని పుటిగడ్డ గ్రామపంచాయతీ శివారు నిమ్మగడ్డ గ్రామానికి చెందిన బుస్సా కమలాకర్ కృష్ణాజిల్లా ఫోరమ్ ఫర్ ఆర్‌టిఐ అవనిగడ్డ నియోజకవర్గానికి ప్రెసిడెంట్‌గా నియమిస్తూ జాతీయ అధ్యక్షులు పత్తిపాడు చంద్ర మోహన్ ఆదివారం ప్రకటించారు. రాజ్యాంగ సమాచార హక్కు చట్టం పై,మానవ హక్కుల చట్టం పై, సమాజ లోకాయుక్త పై, వినియో గదారుల ఫోరం పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచిం చారు. ప్రభుత్వా సహకారంతో స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వం రాజ్యాంగ పరిరక్షణ కోసం,ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం కలసి పని చేయానలి అని ఆదేశించారు.


చెట్టును ఢీకొన్న కారు : తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-కోడూరు : ఆదివారం సెలవు దినం కావడంతో హంసలదీవి సాగరతీరంలో సరదాగా గడిపేందుకు వచ్చిన ఓ కారు అవనిగడ్డ - కోడూరు రహదారిలో ప్రమాదానికి గురైంది. హైదరాబాదుకు చెందిన ఓ కుటుంబం ప్రత్యేక వాహనంలో హంసలదీవి సాగరతీరంతో పాటు వేణుగోపాలుని దర్శించుకుని రాత్రి 7 గంటల సమయంలో తిరుగు ప్రయాణంలో వెళ్తుండగా జయపురం వద్ద కారు ప్రమాదానికి గురైంది. కోడూరు అవనిగడ్డ ప్రధాన రహదారి గుంతల మయంగా ఉండటంతో కారు జయపురం వద్ద అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు కాగా, కారులోని ఉన్న వారంతా సురక్షితంగా బయటపడ్డారు. కోడూరు-అవనిగడ్డ రహదారి గుంతల మయంగా మారడంతో పాటు నెమ్మదిగా వెళ్లినా కూడా ప్రమాదాల బారిన పడక తప్పడం లేదని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు

నేడు కలెక్టరేట్లో 'స్పందన'

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కష్ణాజిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ హాలులో సోమవారం ఉదయం 10 గంటల 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి ఆయా శాఖల ఉన్నతాధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.అలాగే డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ తెలిపారు.

విద్యకు అధిక ప్రాధాన్యత : సర్పంచ్



ప్రజాశక్తి-పమిడిముక్కల : విద్య ద్వారా అభివద్ధి జరుగు తుందని, వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్య విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని మామిళ్ళపల్లి గ్రామ సర్పంచ్ సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతు భరోసా, జగనన్న కాలనీలో పేదలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్‌కుమార్ గడపగడప కార్యక్రమం ద్వారా పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతఇస్తున్నారని అన్నారు. అలాగే మామిడిపల్లి గ్రామ అభివద్ధి కట్టుబడి ఉన్నామని అన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష ఆదరణ

ప్రజాశక్తి - మొవ్వ : మండల పరిధిలోని కోసూరులో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి రోగుల నుండి విశేష ఆదరణ లభించింది. మేకా సాయితరుణ్ మెమోరియల్ ట్రస్ట్, విజయవాడ కామినేని హాస్పిటల్ ,ఎన్టీఆర్ ట్రస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి తెల్లవారుఝామునుండే రోగులు క్యూ కట్టారు. మొవ్వ మండలం కోసూరు జడ్పీ పాఠశాల ఆవరణలో ఆదివారం జనరల్ మెడిసిన్,దంత వైద్యం, కంటి, బిపి ,షుమారు ,గుండె,తదితర వ్యాదులకు సంభందించి నిర్వహించిన ఉచిత వైద్య శిభిరంలో మూడొందల మందికి పైగా హాజరై వైద్య సేవలందుకున్నారు. విజయవాడ కామినేని హాస్పిటల్ కు చెందిన వైద్యనిపుణులు జీవన్ రోగులను పరీక్షించి అవసరమైన వారికి తమ సిబ్బందితో అక్కడికక్కడే ఇసిజి, ఈకో ,బిపి ,షుగర్ పరీక్షలు జరిపించారు. మేకా సాయితరుణ్ మెమోరియల్ ట్రస్ట్ ప్రతి నిధులు మేకా మధుబింధు ,సాయిమనోజ్ ,కామినేని హాస్పిటల్స్ ,ఎన్టీఆర్ ట్రస్ట్ లకు చెందిన టి.కిషన్ ,ఎస్.దాశరథి ,బి.గోపి కష్ణ, సిహెచ్. శ్రీలక్ష్మి తదితరులు వైద్య శిభిరంలో సేవలందించారు.


పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

తాగునీటి ఎద్దడితో ఇబ్బందులు


పైపులైన్లను పరిశీలిస్తున్న ఎస్ఇ తదితరులు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, ఉదతంగా పొంగి పోరిలిన వరదలకు, ధ్వంసమైన గ్రామపంచాయతీ పైపులైన్లు జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ సూపరిండెంట్ డి.వెంకటరమణ ఆదివారం సర్పంచ్ వేల్పుల పద్మకుమారితో కలిసి పరిశీలించారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తానేటి వనిత, రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు నేతత్వంలో జరిగిన జగ్గయ్యపేట నియోజకవర్గం అభివద్ధి సమీక్ష సమావేశంలో గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, అభివద్ధి కమిటీ చైర్‌పర్సన్ వేల్పుల రవికుమార్ పెనుగంచిప్రోలు గ్రామాల్లో మంచినీటి ఎద్దడి విషయం, ప్రజలు పడుతున్న ఇబ్బందులు, అధికారులు సిబ్బంది పడుతున్న కష్టాన్ని, అధికారుల దష్టికి తీసుకొనివెళ్ళారు. స్పందించిన జిల్లా ఇన్చార్జి మంత్రి తానేటి వనిత మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదిక మీద పూర్తి చేయాలని కలెక్టర్ ఎస్ఇలను ఆదేశించారు. దీనితో జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ వెంకటరమణ పెనుగంచిప్రోలుకు వచ్చి సర్పంచ్‌తో కలిసి విషయమై సమీక్షించారు. దాదాపు మూడు చోట్ల పైపులు ధ్వంసం అయినట్లు గుర్తించారు. ఇప్పటికే సర్పంచ్ పద్మ కుమారి ఆధ్వర్యంలో రెండు చోట్ల గత పది రోజులు నుంచి వాటిని పునరుద్ధరించారు. ఉధతంగా నీరు ప్రవహించే మున్నేటి పాయలు వద్ద సుమారు 200 మీటర్లు పైపులైను కొట్టుకొని పోయినట్లు గుర్తించారు. వారం పది రోజుల్లో ఈ పైపులను పునరుద్ధరించి మంచినీటి సరఫరా పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తామని ఎస్ఇ వెంకటరమణ అధికారులకు తెలిపారు. సోమవారం నుండి ఉధతంగా ఈ మరమ్మత్తుల పనులు ప్రారంభించాలని ఆదేశాలు ఇచ్చారు. నీటి ఎద్దడిదష్టిలో పెట్టుకొని సర్పంచ్ పద్మ కుమారి ఆధ్వర్యంలో మంచినీటి ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీరు అందిస్తామని, ప్రజలు ఈ సమయంలో మంచి నీటిని పొదుపుగా వాడుకోవాలని సర్పంచ్ పద్మ కుమారి సూచించారు. తప్పకుండా 10 రోజులలో మంచినీరు అందించేందుకు చిత్తశుద్ధితో కషి చేస్తామని ఆమె తెలిపారు. వరదల విధ్వంసానికి లింగాల నుండి నందిగామ వరకు పైపులైన్లు అన్ని ధ్వంసం అయ్యాయని, అన్ని గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్య ఉందని ఆర్డబ్ల్యూఎస్ డీఈ రవికుమార్ అన్నారు... ఇతర గ్రామాలతో పోలిస్తే పెనుగంచిప్రో గ్రామ ప్రజలకు మంచినీటిని సర్పంచ్ పద్మ కుమారి తనవంతు అందిస్తున్నారని ఆయన అభినందించారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ వెంట ఆర్డబ్ల్యూఎస్ డీఈ రవికుమార్, ఏఈ నరసింహారావు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సుధీర్, గిరికొండ కాంట్రాక్టర్ నరసింహారావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న యు.వి.రామరాజు

పిల్లలకు చదువుతో పాటు ఉన్నత విలువలు నేర్పాలి

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : చిన్న వయస్సు నుంచే పిల్లలకు చదువుతో పాటు మంచి విలువలు నేర్పాలని అప్పుడే సమాజంలో బాధ్యత కలిగిన పౌరులు తయారవుతారని అమరావతి బాలోత్సవం కార్యదర్శి యు వి రామరాజు అన్నారు. ఆదివారం సింగ్‌నగర్ వాంబేకాలనీ ఎ బ్లాకు 11వ అపార్ట్‌మెంట్‌లో విశ్వ మానవ సంక్షేమ సంఘం, అమరావతి బాలోత్సవం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్యూషన్ సెంటర్‌లో విద్యార్థులు తల్లిదండ్రుల నుద్దేశించి మాట్లాడారు. సమాజంలో నైతిక విలువలు పడిపోతున్న తరుణంలో మనం ఉన్నాము. చిన్నప్పటి నుంచే తల్లి దండ్రులను, గురువులను గౌరవించడం, తోటి వారిని ప్రేమించడం, సమాజం పట్ల దేశం పట్ల అభిమానం పెంచుకోవడం వంటి మంచి అలవాట్లను చదువుతో పాటు నేర్పాలని కోరారు. స్వతహాగా శక్తి సామర్థ్యాలు ఉండి ఆర్థికంగా అవకాశాలు లేక చదువులో వెనుకబడుతున్న, ప్రభుత్వ స్కూల్సులో చదువుతున్న పిల్లలకు చేయూత అందించేందుకు విశ్వ మానవ సంక్షేమ సంఘం, అమరావతి బాలోత్సవాలు పేద ప్రజలు నివశించే ప్రాంతాలలో ట్యూషన్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. యిప్పటికే నగరంలో వివిధ ప్రాంతాలలో 7 ట్యూషన్ సెంటర్స్ ఉమ్మడిగా ప్రారంభించామన్నారు. ఈ సెంటర్లు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలనుండి 8 గంటల వరకు నడుస్తాయన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు కార్మిక నాయకులు కె.దుర్గారావు, ఎస్ కె పీరు, ట్యూషన్ టీచర్స్ ఆఫియా, ఆసియా, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


పార్కును పరిశీలించిన జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, అనూష

భవానీపురం పార్కులో వైఎస్ఆర్ విగ్రహం ఏర్పాటు సరికాదు : జనసేన

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజకవర్గం 42వ డివిజన్ న్యూ ఎంఐజిలో ఏర్పాటుచేసిన పార్కుకి గతంలో అటల్ బిహారీ వాజ్‌పేయ్ పేరుగా నామకరణం చేసి, కౌన్సిల్ ఆమోదం పొందిందని, ఇప్పుడు ఆ పార్క్‌కి వైఎస్ఆర్ ఉద్యానవనం అని పేరు పెట్టి, ఆయన విగ్రహం ఏర్పాటు ఎంతవరకు సమంజసమని జనసేన నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, 42వ డివిజన్ జనసేన అధ్యక్షురాలు తిరుపతి అనూష ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆదివారం సంబంధిత పార్కును పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతరత్న, మాజీ ప్రధాని వాజ్‌పేయ్ పేరు మీద కౌన్సిల్‌లో పెట్టిన పార్కుకు, నేడు వైసిపి పాలకులు వైఎస్ఆర్ పార్కుగా ఎలా నామకరణం చేస్తారని ప్రశ్నించారు. పార్కు అనేది పార్టీలకు అతీతంగా అందరూ వస్తారని, ఒక పార్టీకి సంబంధించిన కార్యాలయం కాదనీ అన్నారు. స్వార్థ రాజకీయాల కోసం వైఎస్ఆర్ విగ్రహం పెట్టడం సరికాదని, వెంటనే తొలగించాలని జనసేన పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు మహేష్ తెలిపారు.

పార్కులో వైఎస్ విగ్రహం ఏర్పాటు తగదు : యేదుపాటి రామయ్య

రాజకీయాలకు అతీతంగా వద్ధులు, యువకులు, మహిళలు స్వేద తీరుతున్నటువంటి పార్కుల్లో ఇలాంటి విగ్రహాలు పెట్టి రాజకీయం చేయడం కూడా తగదని, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్‌కి ఇలా చేయడం అలవాటుగా మారిపోయిందని విమర్శించారు. ఇప్పటికైనా విగ్రహం తొలగించి, స్వాతంత్ర్య పోరాట యోధుల విగ్రహం ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

అవన్నీ బలవంతపు సంతకాలు

16 మంది కౌన్సిలర్‌లు నా వైపే - తిరువూరు చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి


మాట్లాడుతున్న కస్తూరిబాయి

ప్రజాశక్తి తిరువూరు : నన్ను ఎలాగైనా మార్చాలనే దుర్బుద్ధితో ఎమ్మెల్యే రక్షణనిధి పదహారు మంది కౌన్సిలర్లతో బలవంతంగా సంతకాలు చేయించారని, వారంతా నావైపే ఉన్నారని తిరువూరు నగర పంచాయతీ చైర్పర్సన్ గత్తం కస్తూరి భాయి స్పష్టం చేశారు. నన్ను మినహాయించి 16 మంది కౌన్సిలర్లకు పదేపదే ఫోన్ చేసి ఎమ్మెల్యే శనివారం తన కార్యాలయానికి పిలిపించి ముందుగానే రాసి పెట్టుకున్న పత్రాలపైన బలవంతంగా సంతకాలు చేయించుకుని కుటిల రాజీయాలకు పాల్పడ్డారని చెప్పారు. ఆదివారం ఆమె తన సామాజిక వర్గానికి చెందిన నాయకులతో, కార్యకర్తలతో కలిసి చైర్‌పర్సన్ విలేకరులు సమావేశం నిర్వహించారు. మాల సామాజిక వర్గం అంటే ఎమ్మెల్యే చిన్నచూపు చూస్తు న్నారని, అందుకే ప్రతి కార్యక్రమంలో నన్ను అవమాన పరుస్తూ వస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 2014లోనే తాను చైర్పర్సన్ సీటు ఆశించి కౌన్సిలర్‌గా పోటీ చేసి గెలిచినప్పటికీ వైసీపీకి బోర్డు రాలేదన్నారు. 2021 మున్సిపాలిటీ ఎన్నికల్లో రెండోసారి కౌన్సిలర్‌గా పోటీచేసి ఏకగ్రీవంగా ఎన్నికైన తాను చైర్పర్సన్ పదవి ఇవ్వమని ఎమ్మెల్యేను కోరగా నిరాకరించారని తెలిపారు. దీంతో ముఖ్యమంత్రి జగన్ కలిసి విజ్ఞప్తి చేయగా చైర్‌పర్సన్ పదవి ఇచ్చారని, తాను పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ఎమ్మెల్యే రక్షణనిధి వేధిస్తూ వస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశిస్తేనే రాజీనామా చేస్తానే తప్ప ఎమ్మెల్యే చెప్తే చేయనని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేపై కరపత్రాలు పంచిన వారికి తమకు ఎటువంటి సంబంధం లేదని, కరపత్రాలు పంచిన వారిపై చర్యలు తీసుకోవాలని తాను కూడా పోలీసులను కోరుతున్నానని చైర్‌పర్సన్ అన్నారు. ఈ విషయాలన్నీ తాను ముఖ్యమంత్రి దష్టికి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకష్ణారెడ్డి, మోపిదేవి వెంకటరమణ దష్టికి రాతపూర్వకంగా తీసుకెళ్లినట్లు కస్తూ రిబాయితో పాటు ఆమె భర్త నాగేశ్వరావు తెలిపారు.


శ్యాం సుందర్ దంపతులకు అమ్మవారి ప్రసాదం అందజేస్తున్న ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గమ్మ దర్శనార్థం ఆలయానికి రాష్ట్ర దేవాదాయ శాఖ ట్రైబ్యునల్ న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్ దంపతులు, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.శ్యాం సుందర్ కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం వీరు అమ్మ వారి పంచ హారతుల సేవలో పాల్గొన్నారు. వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

కొత్తపేటలో టిడిపి 'మహాశక్తి'


ఇంటింటికీ తిరిగి టిడిపి మినీ మ్యానిఫెస్టో కర పత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు...

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం కొత్తపేట గ్రామంలో శనివారం సాయంత్రం టిడిపి ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, ఎంపిటిసి వెంపరాల వెంకటేశ్వరరావు, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు మన్నే సాత్విక తదితరులు ఇంటింటికీ తిరిగి రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అవినీతి, అక్రమాల గురించి వివరించారు. ఇటీవల టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు ప్రవేశ పెట్టిన మినీ మ్యానిఫెస్టో కర పత్రాలు పంపిణీ చేశారు. పేద ప్రజలు, మహిళల సంక్షేమానికి టిడిపి కట్టుబడి ఉందని వివరించారు. రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి అవినీతి, అరాచక పాలనను గద్దె దింపాలని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుదే నరేష్, మాజీ ఎంపిటిసి మందా స్వామి, తదితరులు పాల్గొన్నారు. మోగులూరు గ్రామంలో ఆదివారం టిడిపి ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు.


మాట్లాడుతున్న రామకృష్ణ

ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. సీపీఐ విజయవాడ నగర సమితి విస్తృత స్థాయి సమావేశంలో వన్‌టౌన్‌లోని లెనిన్ భవన్‌లో సింగరాల సాంబశివరావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధ్వంస పాలనను ఎండగడుతున్నా, రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి అరాచక పాలనకు వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో బస్సు యాత్ర చేపడుతున్నట్లు చెప్పారు. మోదీ ప్రభుత్వం బ్రిటీష్ పాలకుల అడుగులకు మడుగులొత్తి, స్వాతంత్రోద్యమంలో పాల్గొనని ఆర్ఎస్ఎస్, బీజేపీలు దేశభక్తి గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు.

వైసిపిలో చేరికలు


వైసిపిలో చేరిన వారికి పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే వెలంపల్లి

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక భవానీపురంలో గల ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీశైలం దేవస్థానం ధర్మకర్త గురుమహంత్ మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం జనసేన నుండి వైకాపాలోకి 100 మంది కార్యకర్తలు చేరారు. ముందుగా బ్రాహ్మణ వీధిలో గల శాసనసభ్యులు వెలంపల్లి కార్యాలయం వద్ద నుండి భవానీపురం వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో వారికి మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ వైకాపా సిద్ధాంతాలు నచ్చి ఈ రోజు జనసేన నుండి మా పార్టీలో చేరారన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, 53వ డివిజన్ కార్పొరేటర్ మహదేవ్ అప్పాజీరావు, 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణాలు పాటించని రక్తపరీక్షా కేంద్రాలు



- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- ప్రేక్షక పాత్ర వహిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : నగరంలో ప్రమాణాలు పాటించని రక్త పరీక్ష కేంద్రాలు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. సీజనల్, వైరల్ జ్వరాలు అధికంగా ఉండటంతో టెస్టుల నిమిత్తం వెళ్లే బాధితులకు రక్త పరీక్ష కేంద్రాలు ఇచ్చే రిపోర్టులు మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. కొద్దిపాటి జలుబు, జ్వరం, తలనొప్పి వంటి లక్షణాలు ఉన్నా డాక్టర్లు టెస్టులు రాయటంతో జనం తప్పనిసరిగా పరీక్షలకు వెళ్లాల్సి వస్తోంది. ల్యాబులు ఇచ్చే రిపోర్టులతో గుండెలు అదిరిరిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. పుట్టగొడుగుల్లా వెలిసే రక్త పరీక్ష కేంద్రాలు రోగి పరిస్థితి ప్రత్యక్షంగా గమనించి పరీక్షలు చేయకుండానే రిపోర్టులు ఇచ్చేస్తున్నారని తెలుస్తుంది. అంతేకాక ప్రమాణాలు సైతం పాటించని రక్త పరీక్ష కేంద్రాలు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నాయి. లేనివి ఉన్నట్లు ఉన్నవి లేనట్లు రిపోర్టులు ఇస్తూ రోగులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఈ రిపోర్టులను గుడ్డిగా నమ్ముతున్న కొంత మంది వైద్యులు టెస్టులకు సంబంధించిన వివరాలను పూర్తి అవగతం చేసుకోకుండానే రోగాలను నిర్ధారించేస్తున్నారు. రోగ పరిశోధనలు జరిపే ల్యాబులు కొన్నిటిలో సాధారణ రక్త పరీక్షలు చేయడానికి కావలసిన పరికరాలు సైతం లేవు. దీనికి తోడు ఇష్టమొచ్చిన రీతిలో ఛార్జీలు వసూలు చేస్తున్నారు. నగరంలోని పలు రక్త పరీక్ష ల్యాబులలో నిర్వహించే పరీక్షల చార్జీలు పట్టిక లేకపోవటం గమనార్హం. కాగా అసలు ప్రభుత్వ లైసెన్సులు లేకుండా మెడికల్ ల్యాబులు నగరంలో చలామణి అవుతున్నాయి.

వచ్చీరాని వైద్యంతో ఆర్ఎంపిలు : అర్ఎంపిలు వచ్చిరాని వైద్యంతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. చిన్న చిన్న అరోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్యకోసం వెళ్లిన వారికి అర్ ఎంపి లు అన్ని రకాల పరీక్షలు చేయిస్తున్నారు. రక్తపరీక్ష కేంద్రాలతో కుమ్మక్కై జేబులు నింపుకుంటున్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు అధికారులు హడావుడి చేసి తరువాత మిన్నకుండి పోతున్నారు. నగరంలో అర్ ఎం పి లు చేసిన వైద్యం వికటించి ప్రాణాలు కోల్పోయిన దాఖలాలు గతంలో లేకపోలేదు. అప్పటికప్పుడు హడావుడి చేసి అధికారులు తరువాత ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. జిల్లా అరోగ్యశాఖ లైసెన్సుల కొరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మెడికల్ ల్యాబులను తమ పరిధిలోకి తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నిరంతరం పర్యవేక్షించాలని ప్రజలు అంటున్నారు. జిల్లా ఉన్నతాధికారులు దష్టి సారించి లైసెన్సులు లేని రక్తపరీక్ష కేంద్రాలు, మెడికల్ ల్యాబులపై కొరడా ఝులుపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ల్యాబులో ప్రదర్శించాల్సిన రేట్ల పట్టిక: టోటల్ డ్బ్యూబిసి రూ. 75, దిఫరన్షియల్ కౌంట్ రూ. 75, ఈఎస్అర్ రూ. 100, టిఅర్బిసి రూ. 75, హీమోగ్లోబిన్ శాతం రూ. 75, టిసి, డిసి ఈఎస్అర్, హెచ్ బి రూ. 250, ప్లేట్లెట్ కౌంట్ రూ. 200, సిబిపి రూ. 550, హేమోగ్రాం రూ. 700, ఏ ఈ సి రూ. 200, స్మియర్ ఫర్ ఎంపి రూ. 200, సి టి అండ్ బి టి రూ. 200, బ్లడ్ గ్రూప్ రూ. 50, అర్ టి టైపింగ్ రూ. 50, మలేరియా పీవీ/పి రూ. 250, వైడల్ రూ. 200, విడిఅర్ఎల్ 250, విడిఅర్ఎల్ టిపిహెచ్ఎ రూ. 350, అర్ఎ ఫేక్టర్ రూ. 500, ఏయస్ఓ టైటర్ రూ. 500, సిఅర్ పి రూ. 500, హెచ్ ఐ వి రూ. 250, హెచ్ బి ఎస్ ఎ జి రూ. 250, హెచ్ సి వి రూ. 400, డె%శీ%గీ రూ. 700, హెచ్ బిఎ 1సి రూ. 600, యూరిన్ కంప్లీట్ అనాలిసిస్ రూ. 200, యూరిన్ ప్రెగ్నెన్సీ టెస్ట్ రూ. 150, స్టూల్ అనాలిసిస్ రూ. 400, సీమెన్ అనాలిసిస్ రూ. 500, బ్లడ్ సుగర్ రూ. 75, బ్లడ్ యూరియా రూ. 150, సీరమ్ క్రియాటిన్ రూ. 150, సీరం యూరిక్ ఆసిడ్ రూ. 250, లివర్ ఫంక్షన్ టెస్ట్ రూ. 550, లిపిడ్ ప్రొఫైల్ రూ. 500, సీరంఎలోక్ట్రోలైట్స్ రూ. 500, సీరం కాల్షియం రూ. 300, సీరం అమిలేస్ రూ. 500, స్పుటం ఎక్సఆమినేషన్ రూ. 350, స్పుటం గ్రామ్స్ స్టైనింగ్ రూ. 350, మౌన్టాక్స్ టెస్ట్ రూ. 300, థైరాయిడ్ ఫంక్షన్ టెస రూ్ట 550, సీరం బిల్రుబిన్ టెస్ట్ రూ. 200, ఎల్ఎఫ్టి మినీ టిఎస్బి డిఎస్బి ఇన్ డైరెక్ట్ వండర్బర్గ్స్ రియాక్షన్ రూ. 300, సీరం టోటల్ కొలెస్ట్రాల్ రూ. 200, యూరిన్ కిటోన్ బాడీస్ రూ. 200, యూరిన్ బైల్ సాల్ట్స్ బైల్ పిగ్మెంట్స్ రూ. 100, ఎఫ్ టి 3 ఎఫ్ టి 4 టి ఎస్ హెచ్ రూ. 600, టి ఎస్ హెచ్ 300 ప్రభుత్వం రేట్లు నిర్ణయించటం జరిగింది. అంతే కాకుండా సర్జికల్ ప్రొఫైల్ సి బి పి, బి టి, సి టి, బ్లడ్ గ్రూప్, అర్ హెచ్, అర్ బి ఎస్ అండ్ యూరిన్ క్రియాటిన్, సీరం ఎలక్ట్రోలైట్స్, హెచ్ఐవి, హెచ్ బిఎస్ఎజి, కంప్లీట్ యూరిన్ మొత్తం రూ. 2500 ఛార్జీలు వసూలు చేయవలసి ఉంది.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలు ప్రదర్శించాలి

వైద్య అరోగ్య శాఖాధికారి డా. జి. గీతాబాయి

ఈ విషయంపై వైద్య అరోగ్య శాఖాధికారి డా. జి. గీతాబాయిని వివరణ కోరగా జిల్లాలో ఉన్నటువంటి మెడికల్ ల్యాబులు, ఎక్స్ రే సెంటర్లన్ని ప్రభుత్వం ఆదేశించిన రేట్ల బిల్లును చార్జ్ రూపంలో తయారు చేసి ప్రదర్శించాలన్నారు. గవర్నమెంట్ నిర్ణయించిన రేట్లు మాత్రమే ప్రజల వద్ద తీసుకొనవలసి ఉంటుందన్నారు. నిర్ణయించిన రేట్లను మించి చార్జీలు ఎక్కువ తీసుకున్నట్లు మా దష్టికి వస్తే సీజ్ చేసేందుకు మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. అంతేకాదు ఆరోగ్య శాఖ వద్ద రిజిస్టర్ కానీ మెడికల్ ల్యాబ్, ఎక్స్ రే సెంటర్లు, ప్రైవేట్ హాస్పిటల్స్ తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలి. రిజిస్టర్ చెసుకోని వాటికి నోటీసులు ఇచ్చి సీజ్ చేస్తామన్నారు.

నేడు ఆటా..పాట సందడి : సిఐటియు

ప్రజాశక్తి-గన్నవరం : స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 14వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు గన్నవరం దళితవాడలో ఆటా.. పాట...సందడి.. కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిఐటియు నాయకులు ఎం ఆంజనేయులు తెలిపారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... మనం పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్యం జాతీయోధ్యమం లక్ష్యాలకు అనుగుణంగా ఉందా? లేదా? అని మనం సమీక్షించుకోవాలన్నారు. మోడీ పాలనలో దేశ రాజ్యాంగం మీదనే పెద్ద ఎత్తున దాడి జరుగుతోందని, రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులు కాలరాయబడుతున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళా హక్కులను పరిరక్షించుకోవాలన్నారు. దేశ సంపదల సష్టికర్తలైన శ్రమజీవులపై పాలకులు బహుముఖ దాడి చేస్తూ, అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ కుబేరులకు ప్రజల ఉమ్మడి ఆస్తులను కట్టబెడుతున్నారని తెలిపారు. రాజ్యాంగ ఆదేశాలకు అనుగుణంగా ఆర్థిక అసమానతలను తగ్గించకపోగా, మరింతగా పెంచారని ప్రజల అసంతప్తిని పక్కదారి పట్టించడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం మతోన్మాద శక్తులను పెంచి పోషిస్తున్నదన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య, రాజ్యాంగ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఆగస్టు 14న సాయంత్రం నుండి గన్నవరం దళితవాడలో జరిగే సాంస్కతిక కార్యక్రమాల్లో కుటుంబాలతో పాల్గొంటారని తెలిపారు. అర్ధరాత్రి తర్వాత జాతీయ జెండా ఎగురవేసి రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేద్దాం.. అని సిఐటియు నాయకులు ఆంజనేయులు పిలుపునిచ్చారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : అరుణాచలం దైవ దర్శనానికి ఏపిఎస్ఆర్టీసి బందరు డిపో ప్రత్యేక బస్సు సర్వీసు ఏర్పాటు చేసినట్లు ఆదివారం బందరు డిపో మేనేజర్ టి.పెద్దిరాజు తెలిపారు. ఈ నెల 29 వ తేది సూపర్ లగ్జరీ బస్సు మచిలీపట్నం నుండి బయలు దేరి కాణిపాకం, శ్రీపురం మీదుగా 31 వ తేదీ అత్యంత ప్రాశస్త్యమైన శ్రావణ పౌర్ణమి రోజుకి అరుణాచలం చేరుకుంటుందని చెప్పారు. అక్కడ దైవదర్శనం, అరుణాచల గిరి ప్రదక్షిణ అనంతరం కంచి, విష్ణు కంచి, కామాక్షమ్మ గుడి, బంగారు బల్లి, తిరుత్తణి, శ్రీకాళహస్తి దేవాలయములు దర్శనం చేసుకుని 2 వ తేదీ ఉదయం తిరిగి మచిలీపట్నం చేరుకుంటుందని చెప్పారు. ఈ అవకాశాన్ని బందరు, చుట్టూ ప్రక్కల ప్రాంత వాసులు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

అవయవదానంతో పునర్జన్మ

ప్రజాశక్తి-ఉయ్యూరు : జీవించి ఉన్నప్పుడు రక్తదానం - మరణించిన తరువాత అవయ వ దానం ప్రతిఒక్కరి నినాదం కావాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉయ్యూరు విభాగం మాజీ అధ్యక్షు డు డాక్టర్ పి. ద్విజేంద్రబాబు, లయన్ క్లబ్ జిల్లా క్యాబినేట్ ట్రెజరర్ నూకల సాంబశివరావు అన్నారు. ప్రపంచ అవయవదానం పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన కారక్రమంలో పాల్గొని అవయదానం విశిష్టతను వివరించారు. మనిషి శరీరం నుంచి సేకరించిన అవయవాలను మరోమనిషి శరీరంలో అమర్చడం అవయవాల మార్పిడి అవుతుందున్నారు. ఆరోగ్య వంతులు ప్రమాదం వల్ల కాని నివారణకాని వ్యాధి వల్ల కాని బ్రెయిన్ డెడ్ పరిస్థితుల్లో వయసుతో సంబంధం లేకుండా అవయవదానం చేయవచ్చని ధీరజ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ దండమూడి కుశల్ ధీరజ్ అన్నారు. లయన్ల క్లబ్ అధ్య క్షుడు ఎండీ ఇస్మాయిల్, కార్యదర్శి నల్లా శ్రీనివాస్, కోశాధికారి వూరకిషోర్, జోనల్ చై ర్మన్ ఎస్.రామసత్యకిషోర్, సభ్యులు కష్ణప్రసాద్, బాబి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్యశాఖ విశ్రాంత ఉద్యోగి కొండాయి గుంట యానాదిరావు తన తదనంతరం అవయువదానం చేస్తానని ప్రకటించారు. అవయవదానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కరపత్రాలు పంపిణీచేసి, పోస్టర్లు అతికించి ప్రచారం చేశారు.





లక్ష్యసాధనకు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉండాలి

- రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ సి. నాగరాణి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : విద్యార్థులు ప్రతిక్షణం లక్ష్య సాధనకై ప్రయత్నిస్తూనే ఉండాలని ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ సి. నాగరాణి అన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాలిటెక్నిక్ లలో రాష్ట్ర మొదటి ర్యాంకర్ కు, ప్రైవేట్ పాలిటెక్నిక్ లలో మొదటి, ద్వితీయ ర్యాంకర్స్ కు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన వి.వి.ఆర్.ఎస్.ఆర్ స్మారక అవార్డుల ప్రధానోత్సవం ఆదివారం గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగరాణి మాట్లాడుతూ ఉన్నతమైన విద్యను అందించగలిగిన కాలేజీలలో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ ది మొదటి స్థానమని, అవార్డులు గెలుచుకున్న విద్యార్థులకు ఇది ఆరంభం మాత్రమేనని ఇంకా సాధించాల్సింది చాలా ఉందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం, కుటుంబం ఉన్నతి కోసం ఏమి చేయాలో అనే ఆలోచన కలిగి ఉండాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో 2020, 2021, 2022 మరియు 2023 వ సంవత్సరాలకు గాను మొదటి మరియు ద్వితీయ ర్యాంకర్స్ కు బంగారు పతకాలు అందించారు.సి. నాగరాణి, ఐ.ఎ.ఎస్, బహుమతులు ప్రధానోత్సవం చేశారు. సంస్థల చైర్మన్ డాక్టర్ వి. నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ .జి.వి.వి. సత్యనారాయణ, కో- సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ వి.రామకృష్ణ, ఎస్.ఆర్.జి.ఇ.సి. ప్రిన్సిపాల్ జి.వి.ఎస్. ఎన్.ఆర్.వి. ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి హయాంలో పట్టిసీమకు జీవం : కొల్లు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో ముందు చూపుతో పట్టిసీమ ప్రాజెక్టును చంద్రబాబు ప్రారంభిస్తే పట్టిసీమ పంపులు ఉల్లిపాయలకి కాటాకి వేయాలని అవహేళన చేసి మాట్లాడిన ఇప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలు నాలుగు సంవత్సరాల కాలంలో రైతులకు చుక్క నీరైనా అందించగలరా అని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర విమర్శించారు. ఆదివారం స్థానిక నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రైతులకు సకాలంలో సాగునీరు అందించలేని చేతకాని ప్రభుత్వం, మంత్రులు ఉండి ప్రజలకు ఉపయోగం ఎంటి అని ప్రశ్నించారు. పట్టిసీమ ద్వారా డెల్టాకు సాగునీరు విడుదల చేస్తున్నారంటే అది చంద్రబాబునాయుడు ముందు చూపుకి నిదర్శనం అన్నారు. ఇవాళ పట్టిసీమ లేకపోతే రాష్ట్రంలో డెల్టా రైతాంగం పరిస్థితి ఏమి అయ్యేది చెప్పాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం వి.బాబా ప్రసాద్,పార్టీ నగర అధ్యక్ష కార్యదర్శులు ఇలియాస్ పాషా, వెంకన్న, కార్పొరేటర్లు డి.అనిత,సమతా కీర్తి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

దళితుల అభ్యున్నతికి పొంగులేటి విశేష కృషి



కేక్‌ను కట్ చేస్తున్న పొంగులేటి జయరాజ్

ప్రజాశక్తి-గుడివాడ : దళితుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న వ్యక్తి పొంగులేటి జయరాజ్ అని అర్బన్‌బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జీ), వెనిగండ్ల రాములు అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షులు పొంగులేటి జయరాజ్ 58వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు రాజకీయ, దళిత, బిసి, మైనార్టీ సంఘాల నాయకులు హాజరై పొంగులేటిని పూలమాలలతో సత్కరించి జన్మదిన కేక్‌ను కట్‌చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి, వైసీపీ, బిజెపి, జనసేన, బిఎస్.పి పార్టీల నాయకులు అంగడాల సతీష్, వెంపటి సైమన్, కంచర్ల సుధాకర్, చోరగుడి ఇజ్రాయేల్, వీరిశెట్టి నరసింహరావు, సానా భోగేశ్వరరావు, నీలం ప్రభాకర రావులు మాట్లాడుతూ ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షునిగా పొంగులేటి దళితుల అభ్యున్నతికి కృషిచేసారన్నారు. ముఖ్యంగా గుడివాడ పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో దళితసంఘాల నాయకులు చంటి, గడ్డం ప్రకాష్‌దాసు, మెండు జోజిబాబు, తాళ్ళూరి నాగేశ్వరరావు(డాల్ఫిన్), కోటిబాబు, బెజం సువర్ణరాజు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ మళ్లింపు

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 15న జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండే విధంగా వివిధ మార్గాల్లో ట్రాఫిక్‌ను మళ్లించినట్లు, ప్రజలు ఈ మార్పును గమనించి సహకరించాలని నగర పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా కోరారు. ఈ నెల 15న ఉదయం 9 గంటలకు ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జరుగుతున్న 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నగరంలోని ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను మళ్లించినట్లు తెలిపారు.

ఉదయం 7 గంటల నుండి పోలీసు కంట్రోల్ రూమ్ వైపు నుండి బెంజ్ సర్కిల్ వైపుకు వెళ్లే వాహనాలను ఆర్.టి.సి. వై జంక్షన్ నుండి ఏలూరు రోడ్ మీదుగా స్వర్ణ ప్యాలస్, దీప్తి సెంటర్, పుష్పా హొటల్ ,జమ్మిచెట్టు సెంటరు, సిద్ధార్థ జంక్షను మీదుగా బెంజ్ సర్కిల్ వైపుకు మళ్లింపబడుతుంది. అలాగే ఆర్‌టిసి వై జంక్షన్ నుండి బందర్ లాకులు, రాఘవయ్య పార్క్, పాత ఫైర్ స్టేషన్ రోడ్, అమెరికన్ హాస్పిటల్, మసీద్ రోడ్, నేతాజీ బ్రిడ్జ, గీతానగర్, స్క్యూ బ్రిడ్జ మీదుగా బెంజ్ సర్కిల్ వైపుకు పంపబడుతుంది. బెంజిసర్కిల్ వైపునుండి బందర్ రోడ్‌లోకి వచ్చే వాహనాలను బెంజ్ సర్కిల్ నుండి ఫకీర్ గూడెం- స్క్యూ బ్రిడ్జ- నేతాజీ బ్రిడ్జ- బస్టాండ్ వైపుకి మళ్లించడం జరుగుతుంది. రెడ్ సర్కిల్ నుండి ఆర్‌టిఎ జంక్షన్, శిఖామణి సెంటర్ నుండి వెటర్నరీ జంక్షన్ వరకు ఏ విధమైన వాహనాలను అనుమతించబడవు. బెంజ్ సర్కిల్ నుండి డిసిపి బంగ్లా కూడలి వరకు (యం. జి. రోడ్‌లో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆహ్వానితులను మాత్రమే అనుమతించబడును.

ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆర్.టి.సి "వై" జంక్షను నుండి బెంజ్ సర్కిల్ వైపుకు ఆర్‌టిసి బస్సులకు అనుమతి లేదు. ఆర్‌టిసి "వై" జంక్షను నుండి ఎంజి రోడ్డు, రూట్ నెం.5లో వెళ్లే ఆర్‌టిసి సిటీ బస్సులు ఏలూరు రోడ్డు మీదుగా రామవరప్పాడు రింగ్ వరకు వెళ్లి అక్కడ నుండి బెంజ్ సర్కిలు వైపుకు వెళ్లాలి.

జెండా పండుగకు ఏర్పాట్లు

• ఐజిఎంసి స్టేడియంలో ట్రయల్ రన్స్ • ఉన్నతస్థాయి అధికారుల పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ : రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. ఈ మేరకు విజయవాడ ఇందిగాంధీ మున్సిపల్ స్టేడియంలో ట్రయల్ రన్స్ నిర్వహిస్తున్నారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ సిసిఎల్‌ఏ కమిషనర్ జి.సాయిప్రసాద్, ప్రభుత్వ అదనపు కార్యదర్శి రేవు ముత్యాలరాజు, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఏర్పాట్లను పరిశీలించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మంగళగిరి ఏపిఎస్‌పి బెటాలియన్ చెందిన అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అతుల్‌సింగ్ నోడల్ అధికారిగా, విజయవాడ నగరపోలిస్ కమిషనర్ కాంతి రాణా టాటా సమన్వయ అధికారిగా, ప్రొటోకాల్ డైరెక్టర్ ఎం.బాలసుబ్రహ్మణ్యం రాష్ట్ర సమన్వయ అధికారిగా వ్యవహరిస్తారు. ఐపిఎస్ అధికారులు ఎస్ యం విశ్వనాదన్ పెరేడ్ కమాండర్‌గా, పి.వి.హనుమంతు పెరేడ్ సెంకండ్ కమాండ్‌గా, రిజర్వడ్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌వి రమణ పెరేడ్ అడ్జంటెట్‌గా వ్యవహరిస్తారు.

శకటాల పరిశీలన

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించనున్న శకటాలను ఆదివారం సమాచార శాఖ కమిషనర్ టి.విజయకుమార్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరినీ ఆకట్టుకునేలా ప్రభుత్వ పథకాల శకటాలను తీర్చిదిద్ది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించేందుకు సిద్ధం చేయాలన్నారు. మొత్తం 13 శకటాలను ప్రదర్శనలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో శకటాలను ప్రదర్శించిన అనంతరం ప్రజల సందర్శనార్థం నగరవీధుల్లో ప్రదర్శించనున్నామన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి శకటాలు బందర్ రోడ్డు మీదుగా బెంజ్‌సర్కిల్ రామవరప్పాడు రింగ్ ఏలూరు రోడ్డు మీదగా పాత బస్టాండ్, కంట్రోల్ రూమ్ నుండి తిరిగి మున్సిపల్ స్టేడియంకు చేరుకుంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్లు పి.కిరణ్‌కుమార్, టి.కస్తూరి, సహాయ సంచాలకులు జి.వి.ప్రసాద్ పాల్గొన్నారు.

కట్టుదిట్టంగా భద్రత : సిపి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ట్రయిల్ రన్‌ను ఆదివారం నగర పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్టేడియం, పరిసర ప్రాంతాల్లో భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలని పోలీసు, ఇతర విభాగాల అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ వెయ్యి మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి విశాల్ గున్ని, సీనియర్ ఎస్‌పి రవీంద్రబాబు, డిసిపి అజిత వేజెండ్ల పాల్గొన్నారు.

ఏర్పాట్లను పూర్తి చేయాలి : కమిషనర్

మున్సిపల్ స్టేడియంలో వేడుకలకు ఎటువంటి అడ్డంకులు, ఇబ్బందులు ఎదురు కాకుండా చర్యలు చేపట్టాలని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఇందిరాగాంధి మునిసిపల్ స్టేడియంలో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవం ఏర్పాట్లను కమిషనర్ ఇంజనీరింగ్ , ప్రజారోగ్య విభాగం అధికారులుతో కలసి ఆదివారం పర్యవేక్షించి, పలు సూచనలు చేశారు. స్టేడియంలో తీసుకుంటున్న భద్రతా చర్యలు, సీటింగ్ ఏర్పాట్లు, పరిశుభ్రత, లైటింగ్, సౌండ్ సిస్టమ్‌లు, హాజరవుతున్న విఐపి, వివిఐపిల భద్రత, సౌకర్యానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్-2 ఇఇ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

ఈ నెల 13 నుండి 15 వరకు ప్రతి ఇల్లు, వ్యాపార సముదాయాలపై స్వాతంత్ర్య పోరాటస్ఫూర్తిని చాటేలా జాతీయ జెండాను ప్రతి ఒక్కరూ ఎగురవేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ నగర ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల గడిచిన సందర్భంగా నిర్వహిస్తున్న "ఆజాదీ కా అమత మహెూత్సవ" వేడుకల్లో భాగంగా "నా భూమి-నా దేశం", "నేల తల్లికి నమస్కారం" - "వీరులకు వందనం" అనే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 నుండి 15 వరకు నగర వ్యాప్తంగా వ్యాప్తంగా అన్ని గహ సముదాయాలు, వ్యాపార సంస్థల పై జాతీయ జెండాను ఎగురవేయడానికి తగు చర్యలు తీసుకోవాలని నోడల్ అధికారులను ఆదేశించామన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ పోరాట త్యాగాలను నేటి తరాలకు తెలిపేలా జాతీయ జెండాను ప్రతి ఒక్కరూ ఎగురవేయాలని కోరారు.



శకటాలను పరిశీలిస్తున్న సమాచార శాఖ కమిషనర్



భద్రతపై ఆరా తీస్తున్న సిపి కాంతిరాణా టాటా



ఏర్పాట్లను పరిశీలిస్తున్న విఎంసి కమిషనర్

మొదటిపేజీ తరువాయి

18న కలెక్టరేట్ల వద్ద నిరసనలు

మాత్రమే క్రమబద్ధీకరించడానికి గత జూన్ 7న అధికారిక ప్రకటన రాష్ట్ర కేబినెట్ తీర్మానంలో పేర్కొన్నారని తెలిపారు. దీని వల్ల సీనియర్లు అయిన మినిమమ్ టైమ్ స్కేల్ సిబ్బంది సర్వీసుల క్రమబద్ధీకరణ అంశాన్ని అధికారికంగా ప్రకటించకపోవడంతో రాష్ట్రంలోని వేలాది మంది సిబ్బంది ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే మినిమమ్ టైమ్ స్కేల్ సిబ్బంది సర్వీసు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం సానుకూలంగా లేనట్లుగా సజ్జల రామకృష్ణారెడ్డి ఈ నెల 9న వెల్లడించడం దారుణమన్నారు. ఈ క్రమంలో తమకు అన్యాయం చేయవద్దని జిల్లా కలెక్టరేట్ల వద్ద నిరసన తెలపాలని నిర్ణయించామన్నారు. ఈ సమావేశంలో ట్రెజరర్ కెవి రవిశంకర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

విజయవాడలో శరవేగంగా అభివృద్ధి పనులు

సంఘం నుంచి మరో ఐదారు కోట్లతో మిగిలిన పనులు ఐదారు మాసాల్లో పూర్తవుతాయి.

ప్రశ్న : డంపింగ్‌యార్డులోని ఎక్సెల్ ప్లాంట్ అభివృద్ధికి జరుగుతున్న పనులను వివరించగలరు?

జవాబు : ఇక్కడా కూడా రూ.పది కోట్లతో పనులు జరుగుతున్నాయి. అంతర్గత రహదారులు, షెడ్లు, కోకోనట్ కటింగ్ షెడ్, ఆఫీసు బిల్డింగ్, లైటింగ్, కాంపౌండ్ వాల్ తదితర వర్క్స్, 15వ ఆర్థిక సంఘం, జనరల్ ఫండ్స్ ద్వారా జరుగుతున్నాయి.

ప్రశ్న : ఎన్ని కోట్లతో రాఘవయ్య, అంబేద్కర్ పార్కులను అభివృద్ధి చేస్తున్నారు?

జవాబు : చిన్నారులు, పెద్దలు ఉల్లాసంగా, సరదాగా కాలం గడపడానికి, కొద్దిసేపు ఎంటర్‌టైన్‌మెంట్ కోసం పార్కుల అభివృద్ధి జరుగుతుంది. 14వ ఆర్థిక సంఘం నుంచి సుమారు రూ.మూడు కోట్ల వరకు ఖర్చు జరుగుతుంది. పనులు చివరి దశకు చేరుకున్నాయి.

ప్రశ్న : వన్‌టౌన్ స్టేడియం నిర్మాణం తీరును వివరించగలరు?

జవాబు : వన్‌టౌన్‌లోని స్టేడియం నిర్మాణం కోసం రూ.ఆరు కోట్లు అంచనా వ్యయంతో పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం దాని కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తయింది.

ప్రశ్న : బందర్ రోడ్డుకు ఇరువైపుల బ్యూటిఫికేషన్ పనుల కోసం ఎంత నిధులు వెచ్చిస్తున్నారు?

జవాబు : విజయవాడ ప్రాధాన్యత పెరిగింది. అంబేద్కర్ స్మృతివనం పనులు పిడబ్ల్యుడి గ్రౌండ్‌లో జరుగుతున్నాయి. రానున్న కాలంలో ఈ ప్రాంతం పెద్ద పర్యాటక కేంద్రంగా అభివృద్ధి కానున్న నేపథ్యంలో బందర్ రోడ్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసేలా రోడ్డుకు ఇరువైపులా ఎనిమిది కిలోమీటర్లు పొడవున రాష్ట్ర నిధులతో రూ.8 కోట్లతో గ్రానైట్‌తో బ్యూటిఫికేషన్ పనులు జరుగుతున్నాయి.

ప్రశ్న : ఎయిర్‌పోర్టు కారిడార్ పనులకు నిధులు కేటాయింపు ఎంత?

జవాబు : విజయవాడ రామవరప్పాడు నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టు కారిడార్ 16 కిలోమీటర్లు పొడవురా దాని నిర్మాణపు పనులకు రూ.15 కోట్ల వరకు ఖర్చు అవుతుంది. ఈ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.

ప్రశ్న : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద ఎన్ని పనులు చేపట్టారు?

జవాబు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞాపనల ఆధారంగా 348 వర్క్స్ పెట్టడం, వాటి కోసం రూ. 45 కోట్లు కేటాయింపులు జరిగాయి. జరిగిన వర్కర్స్‌లో రూ.నాలుగు కోట్ల విలువ కల్గిన 46 బిల్స్‌కు 25 బిల్స్‌కు సంబంధించి రూ.రెండున్నర కోట్లు మేర జమలు కాగా, మరో రెండున్నర కోట్ల మేర చెల్లించాలి. ఈ పనులన్నీ నాలుగు మాసాల్లో పూర్తి చేయాలి.

ప్రశ్న : ఎన్ని అర్బన్‌హెల్త్ సెంటర్ల నిర్మాణం జరిగింది?

జవాబు : మొత్తం 12 కాగా, ఇప్పటి వరకు 11 సెంటర్లు నిర్మాణం పూర్తి అయ్యి పలు సెంటర్లలో ప్రారంభోత్సవాలు కూడా జరిగాయి. వీటి నిర్మాణానికి ఒక్కో దానికి రూ.కోటి ఖర్చయ్యింది. మెడికల్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ నుంచి వీటిని పర్యవేక్షిస్తారు. వీటికి సంబంధించి మరో రూ.60 లక్షల వరకు చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయి.

ప్రశ్న : విఎంసి కొత్త భవనానికి ఎంత బడ్జెట్ కేటాయించారు?

జవాబు : సుధీర్ఘ కాలంగా వినియోగంలోకి రాని విఎంసి నూతన బిల్డింగ్‌లోని మొదటి ఫ్లోర్‌ను విఎంసి అవసరాల కోసం వినియోగించుకోవడానికి అన్ని రకాల పనులు జరుగుతున్నాయి. మూడు కోట్ల వరకు జనరల్ ఫండ్‌ను కేటాయించి, రెండు నెలల్లో ఈ పనులను పూర్తి చేస్తాం.

ప్రశ్న : విఎంసి క్యాంటిన్ నిర్మాణానికి ఎంత వెచ్చిస్తున్నారు?

జవాబు : ప్రధాన కార్యాలయంనకు వచ్చే ప్రజలకు , విఎంసి ఉద్యోగులకు పర్మినెంట్‌గా ఒక క్యాంటిన్ ఏర్పాటుకు రూ.40 లక్షలు వెచ్చించి జి+1 నిర్మాణం జరుగుతుంది. ఈ బిల్డింగ్ నిర్మాణం త్వరలోనే పూర్తవుతుంది.

నిబంధనలకు తూట్లు

కూల్చివేసి ఖాళీగా ఉంచారు. ఆ భూమిలో రియల్ ఎస్టేట్ వెంచర్ వేసి డబ్బు సంపాదించాలనే ఆలోచన వ్యాపారులకు వచ్చింది. నందిగామకు చెందిన పలువురు స్థానికంగా ఉన్న వ్యాపారులను కలుపుకొని ఆ భూమిని కొనుగోలు చేశారు. కేవలం రెండు రోజుల్లోనే భూమిని చదును చేసి, ప్లాన్ గీయించి, నివేశన స్థలాలుగా ప్లాట్లు వేసి గ్రావెల్‌తో రోడ్డు పోశారు. గతంలో ఉన్న టుబాకో కంపెనీ పేరుతో పంచాయతీ పన్ను చూపించి దాని ద్వారా ప్లాట్లు అమ్ముకోవడానికి ప్లాన్ వేశారు. ఖాళీ భూమిగా ఉన్న దాన్ని ల్యాండ్ కన్వర్షన్ కట్టకుండా వెంచర్ వేశారు. పంచాయతీ, సిఆర్‌డిఏ నుండి ఎలాంటి అనుమతి తీసుకోలేదు. కేవలం 30 అడుగుల రోడ్డు వేసి పేపర్ మీద ప్లాన్ గీయించి వారం రోజుల్లో ప్లాట్లు అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు. రోడ్డు పక్కనే ఉండటంతో అమాయకులు హడావుడిగా ప్లాట్లు కొనుగోలు చేశారు.

నిబంధనలు గాలికి...

గ్రామం నడిబొడ్డున ఉన్న భూమిలో వెంచర్ వేయాలంటే కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. ముందుగా ల్యాండ్ కన్వర్షన్ చెల్లించి, అనుమతి పత్రాలు తీసుకోవాలి. తర్వాత సిఆర్డీఏ అనుమతులు తీసుకోవాలి. వెంచర్లో సీఆర్డేఏ నిబంధనల ప్రకారం 40 అడుగుల రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సౌకర్యం, ఎలక్ట్రికల్ పోల్స్, తారు వేయడంతో పాటు వెంచర్ భూమి మొత్తంలో పది శాతం భూమి సీఆర్డీఏకు తనఖా చేయాలి. ఇవన్నీ ఉంటేనే ప్లాట్ కొనుగోలు చేసిన వారికి ఇల్లు కట్టుకునేందుకు అనుమతులు, రుణాలు వస్తాయి. ఇవేమీ లేకుండా కేవలం కోట్లల్లో డబ్బు కూడబెట్టుకునేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిబంధనలు పాటించకుండా వెంచర్లు వేసి అమాయకులను మోసం చేస్తున్నారని ప్రజలు అంటున్నారు.

రియల్ అక్రమాలకు రాజకీయ అండ

అనుమతులు లేకుండా రియల్ ఎస్టేట్ వెంచర్ వేసిన వ్యాపారులకు అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధుల అండదండలున్నాయని ప్రజలు అంటున్నారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన ఓ ప్రజాప్రతినిధి, ఈ ప్రాంతానికి చెందిన అధికార పార్టీ ప్రజాప్రతినిధికి ఫోన్ చేసి వెంచర్ వేసింది తమ వాళ్లేనని, సహకరించాలని కోరడంతో సిండికేట్‌దారులు అధికార పార్టీ నాయకులకు పెద్దమొత్తంలో ముడుపులు చెల్లించి వారి వ్యాపారాన్ని చక్కదిద్దుకున్నట్లు సర్వత్రా చర్చ జరుగుతోంది..

కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం

కంచికచర్ల గ్రామం నడి బొడ్డున ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా రియల్ ఎస్టేట్ వెంచర్ వెలుస్తున్నా సంబంధిత అధికారులు ఎవరూ కన్నెత్తి చూడకపోవడు పలు విమర్శలు దారి తీస్తోంది. నిత్యం రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు విజయవాడ నుంచి ఈ వెంచర్‌ను చూసుకుంటూనే వారి విధులకు హాజరవుతుంటారు. అయినా ఈ వెంచర్లు వారికి కనబడటం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని ఎలాంటి అనుమతులూ లేకుండా నిబంధనలు పాటించని రియల్ ఎస్టేట్ వెంచర్‌పై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

గన్నవరం నుంచే పోటీ చేస్తా

- కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో వైసిపి నేత యార్లగడ్డ వెంకట్రావు



మాట్లాడుతున్న యార్లగడ్డ వెంకట్రావు

ప్రజాశక్తి-గన్నవరం : తాను అమెరికా వెళ్ళిపోతానని ప్రచారం చేస్తున్న వ్యక్తులకు ఇదే చెబుతున్న.. గన్నవరం నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని వైఎస్ఆర్ సీపీ నేత యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరంలోని ఎస్ ఎం కళ్యాణమండపంలో ఆదివారం సాయంత్రం వైఎస్ఆర్సిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశం వేలాది మందితో జరిగింది. రెండేళ్ల తర్వాత యార్లగడ్డ గన్నవరం లో పెట్టిన తొలి సమావేశం కావడంతో నియోజకవర్గం లోని నాలుగు మండలాల నుంచి భారీ సంఖ్యలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ ఆవేశపూ రితంగా మాట్లాడారు. గన్నవరం నియోజకవర్గంలో రాజకీయంగా ఈసారి తన పెర్ఫార్మెన్స్ బద్దలైపోద్ది అని చెప్పడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈలలూ, కేకలు వేశారు. జై..జై.. యార్లగడ్డ అంటూ చిందులు తొక్కారు. గడచిన ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసిన తాను ఓటమి చెందిన తర్వాత కొన్ని అనివార్య కారణాలవల్ల పార్టీ కార్యకర్తలకు దూరంగా ఉండాల్సి వచ్చిందన్నారు. ఇదే అతనుగా భావించిన కొంతమంది రాజకీయ శక్తులు తాను అమెరికా వెళ్ళిపోతానని, ఇక గన్నవరం వైపు తొంగి చూడనని ప్రచారం చేస్తున్నారని, ఇంతమంది అభిమానం.. ఆప్యాయతలు చూసిన తర్వాత గన్నవరం వదిలి వెళ్లే ప్రసక్తే లేదని యార్లగడ్డ స్పష్టం చేశారు. తాను పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఏమీ చేయలేకపోయినా తన మీద ఇంతటి అభిమానం.. ప్రేమ చూపించిన పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు ఎప్పుడు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ గా పనిచేసి జిల్లాలోని రైతులకు ఎనలేని సేవలు చేయడం ద్వారా వారి మన్న నలు పొందానని గుర్తు చేశారు. అదే సమయంలో గన్నవరం నియోజకవర్గంలో వైసీపీ పార్టీ నుంచి తనకు అండదండగా నిలిచిన నాయకులకు కార్యకర్తలకు ఏమీ చేయలేకపోవడం తలచుకుంటే ఎంతో బాధగా ఉందన్నారు. ఈ నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండ లేకుండా పోయిందని, అందుకే తాను రావాలని ప్రతి ఒక్కరూ మనసారా కోరుకుంటున్నారని ఈ అభిమానమే తనను గన్నవరం వైపు నడిపించిందని వివరించారు. విజయవాడలో బయలుదేరిన తాను రామవరప్పాడు నుంచి గన్నవరం సభాస్థలికి రావడానికి మూడున్నర గంటలు పట్టిందంటే ప్రజాభిమానం ఎంత మెండుగా నడిపించిందో తనకు అర్థమైందన్నారు. ఇకనుంచి గన్నవరంలో తన రాజకీయమెంటో చూపిస్తానని డంకాపదంగా చెప్పారు. పార్టీ కార్యకర్తలు నాయకులు ఎవ్వరికీ భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సీఎం జగన్ తనకు అన్యాయం చేయరనే నమ్మకాన్ని యార్లగడ్డ వ్యక్తం చేశారు. అమెరికా నుండి వచ్చిన తనను క్రాస్ రోడ్ లో వదిలివేయరనే నమ్మకాన్ని వెలిబుచ్చారు. గన్నవరం, ఉంగుటూరు, విజయవాడ రూరల్, బాపులపాడు మండలాల నుంచి జనం వాహనాల్లో పెద్ద ఎత్తున తరలివచ్చారు. రామవరప్పాడు రింగ్ రోడ్డు నుంచి గన్నవరం వరకు బైకులు కార్ల లో యార్లగడ్డ ర్యాలీగా తరలివచ్చారు.



ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన గాలీబ్‌రావు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడిన ఆదర్శ కమ్యూనిస్టు నేత సామల గాలీబ్ రావు 3వ వర్ధంతి సందర్భంగా కొండపల్లి కార్మిక భవన్ కామ్రేడ్ నందూరి ప్రసాదరావు ఆఫీస్ వద్ద సిపిఎం పార్టీ కొండపల్లి టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం కొండపల్లి టౌన్ కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ కొండపల్లి మెహన్ రావు నగర్, అంబేద్కర్ నగర్, శాంతి నగర్ లో పేదలకు పోరాటాల ద్వారా ఇళ్ళు పంపిణీ చేశారన్నారు. వృత్తి రీత్యా పెయింటింగ్ చేయడం, నాటకాలు వేస్తూ ప్రజలను చైతన్యం చేస్తుండేవారనీ, గోడల మీద నినాదాలు వాసేవారన్నారు.. పార్టీ పట్ల నిబద్ధత తో , క్రమశిక్షణ గా ఉండేవారు అని తెలియజేశారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎ విఠల్ రావు మాట్లాడుతూ అనేక పోరాటాలు పేదల కోసం చేశామన్నారు. డాక్టర్ యం శీతారామారావు మాట్లాడుతూ నీతి నిబద్ధతతో పని చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గాలిబ్ సతీమణి సామల వెంకట్రావమ్మ, సిపియం సీనియర్ నాయకులు మల్లెల సాంబశివరావు, చింతాల శివ, వి మురళీ మోహన్, మాజీ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వర రావు , సిపియం నాయకులు బి వెంకటేశ్వరరావు, కె.బేబీ సరో జిని, ఎల్.పార్వతీ,షేక్.బాషా, కె.నారాయణ, ఎన్.బాబ్జి, వై వెంకటేశ్వరరావు, పి బాబురావు పాల్గొన్నారు.

19న ఉమ్మడి కృష్ణా జిల్లాలోకి లోకేష్ పాదయాత్ర



లోకేష్‌ను కలిసిన కృష్ణా జిల్లా టిడిపి నాయకులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఈనెల 19వ తేదీన ఉమ్మడి కృష్ణా జిల్లాలో ప్రవేశిస్తున్న సందర్భంగా ఉమ్మడి కష్ణాజిల్లా నాయకులు ఆదివారం యువనేత నారా లోకేష్‌ని కలిసి పాదయాత్ర ఏర్పాట్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, కష్ణా జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, నందిగామ నియోజకవర్గం మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, బోడె ప్రసాద్, గుడివాడ తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము, జగ్గయ్యపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, పామర్రు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వర్ల కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్



లోకేష్‌ను కలిసిన జలీల్‌ఖాన్

గుంటూరు జిల్లా తాడికొండ నియోజక వర్గంలో యువగళం పాదయాత్రలో వున్న తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, మాజీ మంత్రి నారా లోకేష్‌ని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ ఆది వారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాతయాత్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాదయాత్ర విజయవంతానికి తమవంతు పాత్ర ఉంటుందని లోకేష్‌కు జలీల్‌ఖాన్ తెలిపారు.

జిలానీ మృతికి పలువురు సంతాపం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : కొండపల్లి మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు యమ్ ఏకె జిలాని అనారోగ్యం తో మరణించారు. ఎన్టీఆర్ డీసీసీ అధ్యక్షులు బొర్రా కిరణ్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా డీసీసీ అధ్యక్షులు బొర్రా కిరణ్ మాట్లాడుతూ గత కొంత కాలం నుండి అనారోగ్యం తో వున్న ఎమ్ ఏకె జిలాని మరణం కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని అన్నారు .40 సం ల పైగా ఏ పదవి ఆశించకుండా కాంగ్రెస్ పార్టీకి పని చేసారని,గతం లో కొండపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా పని చేసారని,ఎంతో మంది పార్టీ వీడి వెళ్లిన కూడా ఆఖరి వరకు పార్టీ తో వున్నారని అన్నారు. మాజీ మంత్రిచనమోలు వెంకటరావు, మాజీ శాసన సభ్యులు కోమటి భాస్కరరావులకు శిష్యులుగా వుంటూ, ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పని చేసారని అన్నారు. వారికి వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ తరుపున బొర్రా కిరణ్ ,పోతురాజు ఏసుదాస్, చెరుకు ఆనందరావు,మరియు రాగాల రాములు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నకిలీ పశువైద్యుల సంచారం

- కల్తీ మందుల విక్రయాలతో అనారోగ్యం
- చర్యలు తీసుకోవాలని పాడి రైతుల వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి : సమాజంలో మనం రకరకాల మోసాలను చూస్తున్నాం, ఇంటింటికీ తిరిగి నాశిరకం వస్తువులను అంటగట్టి డబ్బులు వసూలు చేయడం, అలాగే తినుబండారాల విక్రయాలలో నాణ్యత లోపించిన పదార్ధాలతో తయారు చేసిన వాటిని తక్కువ ధరలకు విక్రయించడం, చివరకు అనారోగ్యం పాలవడం కూడా కూడా చూస్తుంటాం. ఈ కల్తీ ఆహార పదార్ధములు కారణంగా ఏర్పడే జబ్బులను నయం చేయించు కునేందుకు కార్పొరేట్ హాస్పిటల్ కు వెడితే ఆర్ధికంగా నష్టపోవడం జరగడం సర్వ సాదారణ అంశంగా మారింది. ఇంక సామాన్య మానవుల పరిస్థితి ఇలా ఉంటే నోరు లేని పశువులకుకు సైతం కల్తీ బెడద తప్పడం లేదనే ఆరోపణలు గ్రామీణ ప్రాంతాల రైతుల నుండి వ్యక్తమవుతున్నవి. ప్రధానంగా కొద్ది మంది గుర్తు తెలియని యువకులు చల్లపల్లి, ఘంటసాల, మొవ్వ ప్రాంతాల్లో సంచార పశువైద్యులుగా అవతారమెత్తి ఏవిధమైన అధికారిక అనుమతులు గుర్తింపులు లేకుండానే దనార్జనే ధ్యేయంగా అమాయకపు గ్రామీణ రైతులను మోసం చేస్తున్నట్లు తెలుస్తున్నది. రైతుల వద్దకు వెళ్లి పాడి పశువులు మరింత అధిక పాలదిగుబడులు వచ్చే ముందులు ఉన్నవని, మందులను అంట గడుతూ, అలాగే ఎదకు వచ్చిన పశువులకు మంచి నాణ్యమైన సెమన్‌లు ఇంజక్షన్ లు ఉన్నాయని నమ్మించి ఆయా పశు యజమానుల వద్ద నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు స్థానికులు అంటున్నారు. ఈ నకిలీ వైద్యులు అందజేస్తున్న మందులకు, సెమన్ లకు ఆ మూగ పశు వుల ఆరోగ్యం మరింత క్షీణిస్తున్నట్లు గా బాదిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో ఆరోగ్యకరమైన పాడి పశువులు సైతం ఈ దళారీ వైద్యుల బారిన పడి ఆనారోగ్యం పాలవుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మూగ జీవుల సంరక్షణ కు ఎంతో ప్రతిష్టత్మాకంగా పశు సంచార వైద్య శాలలతో కూడిన నూతన సంస్కరణలు ప్రవేశపెడుతున్నవి. ఈ తరుణంలో ఈ విధమైన దళారీ పశు వైద్యులపట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహారించి పశు ఆరోగ్య పరి రక్షణ కు కషి చేయాలని పశు యజమానులు ప్రభుత్వాని కోరుతున్నారు. నకిలీ వైద్యులు గ్రామాలకు వచ్చి పశు వులకు మందులు అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే దగ్గర్లోని పశు వైద్యులకు సమాచారం ఇవ్వాలని స్థానిక ప్రభుత్వపశు వైద్యులు తెలిపారు



రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : రక్తదానం ప్రాణ దానంతో సమానమని, రక్తదానం చేయటం దేశ సేవలో భాగమేనని ప్రముఖ వైద్యులు డా. ప్రేమ్ కుమార్ అన్నారు. మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక భారత్ ఎలక్ట్రానిక్స్ యూనియన్ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు రక్త దాతలతో పాటు డా. ప్రేమ కుమార్ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సర కాలంగా మైత్రీ ఫౌండేషన్ చేస్తున్న సేవకార్యక్రమాలు సోషల్ మీడియాలో చూస్తున్నా నన్నారు. ఎన్ఆర్ఐ చలమలశెట్టి బాలాజీ మాట్లాడుతూ మైత్రీ సేవలు స్ఫూర్తి దాయకం అన్నారు. తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు కె వేణు కుమార్, కార్యదర్శి రాధా కష్ణ, కోశాధికారి శ్రవణం శివ, వైస్ ప్రెసిడెంట్ గంగయ్య, జాయింట్ సెక్రటరీ రమాదేవి, నీలపాల ఫణి కుమార్, దీప్తి, కస్తూరి విజయ్, చెంచయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

వంద మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -ఉయ్యూరు : ఏజీ అండ్ఎస్ కళాశాల, ధీరజ్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించి వందమందికి పైగా వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన శిబిరాన్ని వాకర్స్ అసోసియేషన్ జిల్లా మాజీ గవర్నర్ ఎన్వీ సాంబశివరావు ప్రారంభించారు. ధీరజ్ హాస్పిటల్ అధినేత డి. కుశల్ ధీరజ్, పి. వెంగమాంబ రవళి, సిబ్బంది పాల్గొని వైద్యసేవలందించారు. క్లబ్ అధ్యక్షుడు జి.వెంకటేశ్వరరావు, బాపిరాజు, చింతా కోటేశ్వరరావు, వినయ్ కుమార్ తదితరులు పాల్గొని సేవ అందించారు.

17 నుంచి ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం గ్రామములో వేంచేసియున్న గ్రామ పేరంటాలు శ్రీ లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో ఈనెల 17 నుంచి ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ నిర్వాహకులు జాస్తి శ్రీధర్ రావు, ఫణిశేఖర్, నాని తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. ఈనెల 17వ తేది గురువారం ఉదయం గం. 9-22 లకు కలశస్థాపనతో అమ్మవారి శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. ప్రతిరోజు సాయంత్రం గం. 7-00 ల నుండి అమ్మవారి సన్నిధిలో శ్రీలక్ష్మీసహస్ర నామపారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం, కుంకుమార్చనలు శ్రీ తిరుపతమ్మ మాతమండలి వారిచే నిర్వహిస్తామన్నారు

ఆహ్వానితులకు సూచనలు

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడలోని ఈనెల 15వతేదీన ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో జరుగుతున్న స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ కాంతిరాణాటాటా ఆదివారం పలు సూచనలు చేశారు.. ఎఎ పాస్ పాస్ కలిగిన వారు గేట్ నం. 3 (ఫుడ్ కోర్ట్) నుండి ప్రవేశించి అక్కడే నిర్దేశించబడిన స్థలములో వాహనాలను పార్కింగ్ చేయాలన్నారు. ఎ1, ఎ2 పాస్ కలిగిన వారు గేట్ నం. 4 (మీ సేవ వద్ద ఉన్నది) ద్వారా లోపలికి ప్రవేశించి వారి వాహనాలను హ్యాండ్ బాల్ గ్రౌండ్‌లో పార్కింగ్ చేయాలన్నారు. బి1, బి2 , పురస్కార గ్రహీతలు వారి కుటుంబ సభ్యులు పాస్ కలిగిన వారు గేట్ నం. 2 ద్వారా ప్రవేశించి అచ్చుట ఫుట్ బాల్ గ్రౌండ్‌లో, స్టేడియానికి ఎదురుగా వున్న అర్మేడ్ రిజర్వు గ్రౌండ్‌లో వాహనాలను పార్కింగ్ చేయాలన్నారు. పాస్‌లు కలిగిన ఆహ్వానితులు ఉదయం 7:45 నిముషాల లోపు స్టేడియం వద్దకు చేరుకోవాలన్నారు.

ప్రీ డయాబెటిస్‌పై అవగాహన అవసరం

- చికిత్స తీసుకోకపోతే డయాబెటిక్‌గా వృద్ధి చెందే అవకాశం
- నేడు ప్రపంచ ప్రీ డయాబెటిస్ డే



ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ప్రతి సంవత్సరం ఆగస్టు 14న ప్రపంచ ప్రీ డయాబెటిస్ : దినోత్సవంగా జరుపుకుంటాము. సాధారణ ప్రజల్లో ప్రీడయాబెటిస్ గురించి అవగాహన కల్పించడంతో పాటు మధుమేహం వద్ధిని అరికట్టడం దీని ప్రధాన ఉద్దేశం. రోజురోజుకు డయాబెటిక్ రోగులు సంఖ్య పెరుగుతుందని దీనిపై ప్రజలకు తెలియచేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని రమేష్ హాస్పిటల్ ఎండో క్రైనాలజిస్ట్ డాక్టర్ రాకేష్ బొబ్బా తెలిపారు. ఈ సందర్భంగా ప్రీ డయాబెటిక్ గురుంచి తెలియచేశారు.

ప్రీడయాబెటిస్ అంటే ఏమిటి?

ప్రీడయాబెటిస్ అంటే మన రక్తంలోని చక్కర స్థాయిలు ఉండవలసిన దానికంటే ఎక్కువ ఉండటం, కానీ అది మధుమేహం అని నిర్ధారించబడేంత ఉండకపోవడం. ప్రస్తుతం ఉన్న అధ్యయనాల ప్రకారం భారతదేశంలో సుమారు 13.6 కోట్ల మంది ప్రి డయాబెటిస్ తో బాధపడుతున్నారు రానున్న ఐదు సంవత్సరాలలో వీరిలో 75 శాతం మందికి డయాబెటిస్ వద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి.

ప్రీడయాబెటిస్ కు కారణాలు ఏమిటి?

ఇన్సులిన్ అనేది మన శరీరంలోని క్లోమం చేత తయారు చేయబడే హార్మోను. ఇది మన రక్తంలోని చక్కెరలను మన కణాలకు అందజేయడం తద్వారా మన రోజు వారి మనుగడకు అవసరమైన శక్తిని మన శరీరానికి అందజేస్తుంది. శరీరంలోని ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గినప్పుడు లేదా మన రోజువారి అవసరాలకు సరిపడినంత ఉత్పత్తి అవ్వనప్పుడు దానిని ప్రీడయాబెటిస్ అంటాము.

కారణాలను తెలుసుకుందాం....

ఈ క్రింద చూపబడే కారణాలు ప్రీడయాబెటిస్ అభివద్ధి చెందటానికి ఎక్కువ దోహబడతాయి: ఊబకాయం లేదా అధిక బరువు, తల్లిదండ్రులు లేదా తోబుట్టువులకు మధుమేహం ఉండటం, గర్భాధారణ సమయంలో మధుమేహం నిర్ధారించబడటం, శారీరక శ్రమ, వ్యాయామం లేకపోవడం, కొలెస్ట్రాల్ శాతం ఎక్కువ ఉండటం మహిళలలో పీరియడ్స్ సమస్యలు వంటివి ఉండటం, వీటితోపాటు మన భారతీయులలో పాశ్చాత్య దేశాలతో పోలిస్తే ప్రీడయాబెటిస్ రావడానికి అవకాశాలు చాలా ఎక్కువ దీనికి కారణం మన జన్య కణాల తయారీ విధానం, దీనిని సౌత్ ఏషియన్ ఫినో టైప్ అంటారు.

ప్రీ డయాబెటిక్ లక్షణాలు.....

ప్రీడయాబెటిస్ ఉన్న వారిలో తరచుగా ఎటువంటి సంకేతాలు కాని లక్షణాలు కానీ ఉండకపోవచ్చు, కానీ రక్తంలో చక్కెర స్థాయిలో సాధారణం కంటే ఎక్కువ ఉంటాయి. దీని కారణంగా చాలామందికి తము ప్రీడయాబెటిస్ స్టేజ్ లో ఉన్నారని తెలియదు, చాలా కొద్ది మంది వ్యక్తులలో మాత్రమే నీరసం, ఆకలి ఎక్కువ వేయటం, చెమటలు పెట్టడం, అలసటగా ఉండటం వంటి లక్షణాలను చూస్తూ ఉంటాము కాబట్టి పైన తెలిపినటువంటి లక్షణాలు ఉన్నటువంటి వారు పరీక్షలు చేయించుకోవడం మంచిది.

ఎలా గుర్తించవచ్చు.....

ప్రి డయాబెటిస్‌ను ఈ క్రింది పరీక్షల ద్వారా మనం గుర్తించవచ్చు: రక్తంలో గ్లూకోజ్ స్థాయిలో 100 ఎం.జి/డిఎ1 నుండి 125 ఎం.జి/డిఎ1 మధ్య ఉంటే ఇది ప్రీడయాబెటిస్ అని కొంతవరకు నిర్ధారించబడుతుంది.

2 గంటల గ్లూకోస్ టోలరెన్స్ పరీక్ష(గ్లూకోజ్ తోలేరెంట్ టెస్ట్) : ఈ పరీక్ష 75 గ్రామాల గ్లూకోజ్ ద్రావణాన్ని తీసుకునే ముందు మరియు తీసుకున్న తర్వాత రక్తంలోని గ్లూకోస్ స్థాయిలను కొలుస్తుంది, పరీక్ష రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు 140ఎం.జి/డిఎ1 నుండి 199ఎం.జి/డిఎ1మధ్య ఉంటే అది ప్రీడయాబెటిస్ ఉన్నట్లు సూచిస్తుంది.

గ్లైకోసైలేటెడ్ హిమోగ్లోబిన్ (హెచ్‌బిఎ 1సి) పరీక్ష: దీనిని హిమోగ్లోబిన్ ఏ 1సి అని కూడా పిలుస్తారు, ఈ పరీక్ష మన రక్తంలోని గత రెండు నుండి మూడు నెలల్లో సగటు గ్లూకోజ్ స్థాయిలను కొలుస్తుంది ఇది 5.7 శాతం నుండి 6.4 శాతం మధ్య ఉంటే అది ప్రీడయాబెటిస్ అని నిర్ధారించబడుతుంది. పైన తెలుపబడిన పరీక్షలను 30 సంవత్సరాలు పైబడిన వారు వారు తప్పనిసరిగా చేయించుకోవాలి, అలాగే ప్రతి మూడు సంవత్సరాలకు ఈ పరీక్షలను క్రమం తప్పకుండా చేసుకుంటూ ఉంటే మంచిది అదేవిధంగా ఎవరిలో అయితే ప్రీడయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుందో వారు వీలైనంతవరకు తరచుగా పరీక్షలు చేయించుకుంటే మంచిది. ప్రస్తుతం ఉన్న ఉన్న అధ్యయనాల ప్రకారం ప్రీడయాబెటిస్ ఉన్న వ్యక్తులలో అంధత్వం, స్ట్రోక్, గుండె జబ్బులు, నరాల సమస్యలు మరియు మూత్రపిండాల వైఫల్యం వంటి జీవక్రియ సమస్యలకు లోనవుతారని తెలుస్తుంది. కాబట్టి ప్రీడయాబెటిస్ ను వీలైనంత త్వరగా గుర్తించి చికిత్స తీసుకోవాలి.

ప్రీడయాబెటిస్ యొక్క చికిత్స , నిర్వహణ:.

ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినటం, రోజూ 30 నిమిషాలు శారీరక వ్యాయామం చేయటం, తక్కువ క్యాలరీలో ఉన్న ఆహారాన్ని తినడం ద్వారా ఐదు శాతం వరకు బరువు తగ్గటం, రోజువారి ఆహారంలో ఉప్పు ప్రమాణాన్ని తగ్గించటం, ధూమపానం, మద్యపానాన్ని ఆపివేయటం, అదేవిధంగా టీ,కాఫీలలో, ఆహార పదార్థాలలో ఎక్కువ చక్కెరలను తీసుకోవడం మానేయటం ద్వారా ప్రీడయాబెటిస్ రాకుండా జాగ్రత్త పడవచ్చు, అదేవిధంగా ప్రీడయాబెటిస్ నుండి మధుమేహం కు వద్ధి చెందే అవకాశాన్ని చాలా వరకు తగ్గించవచ్చు.

కొంతమంది రోగులు ఎవరైతే ఆరోగ్యమైన జీవన శైలి నిర్వహించడంలో విఫలమవుతారో, లేదా టైప్ 2 మధుమేహం అభివద్ధి చెందే అవకాశం ఎక్కువ ఉంటుందో వారిలో కొన్ని రకాల మాత్రలను వాడవలసి ఉంటుంది. ప్రీడయాబెటిస్ కోసం ఉపయోగించే అత్యంత సాధారణ మందులు మెట్ఫార్మిన్ అకార్బోస్ ఇవి డయాబెటిస్ మిల్లైటస్ అభివద్ధిని నిరోధించడంతో సహాయపడతాయి. ఈ మందులు తక్కువ దుష్ప్రభావాలను కలిగి, ప్రీడయాబెటిస్ రోగులలో బాగా పనిచేస్తాయి.



బైక్ విడుదల చేస్తున్న షోరూమ్ మేనేజర్

ట్రయంప్ స్పీడ్ 400 డెలివరీలు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇటీవలే విడుదలైన ట్రయంప్ స్పీడ్ 400 మోటార్ బైక్‌ల డెలివరీలను ఆదివారం నుండి ప్రారంభించినట్లు ట్రయంఫ్ షోరూమ్ మేనేజర్ ప్రసాద్ తెలిపారు. ట్రయంఫ్ 400 ద్విచక్ర వాహనానికి యువత పట్ల అపూర్వ స్పందన లభిస్తుందని అన్నారు. ఎప్పటి నుండి డెలివరీల కోసం ఎదురుచూస్తున్న వారికి విజయవాడ నగరంలోని షోరూమ్‌లో డెలివరీలను అందిస్తున్నామని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా స్పీడ్ 400 వాహనాన్ని బుక్ చేసుకున్న కస్టమర్లకు తొలుత డెలివరీ అందిస్తున్నామని తరువాత షోరూమ్ బుకింగ్స్ ద్వారా అందించనున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో ట్రయంఫ్ ఇంకా వేగవంతమైన బైక్‌లను రూపొందించనుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వరుణ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రపంచ క్రికెట్ కప్‌పై వినూత్న ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కోకా కోలా కంపెనీకి చెందిన స్వదేశీ పానీయాల బ్రాండ్ థమ్స్ అప్, తూఫాన్ ఉఠావో, ప్రపంచ కప్ జావో అనే వినూత్నమైన ప్రచారాన్ని ప్రారంభించినట్లు కంపెనీ ప్రతినిధి కె.ఎస్.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న క్రికెట్ పండుగ సందర్భంగా ప్రచార కార్యక్రమంలో ముందున్న తమ కంపెనీ విస్తృతంగా ప్రజలకు అవగాహణ కల్పించడానికి వినూత్న ప్రచారంతో ముందుకు వెళుతున్నట్లు తెలియచేశారు. ఇప్పటికే క్రికెట్ ప్రపంచ కప్ గురించి ప్రజల్లో విస్రృతంగా వివిధ కార్యక్రమాల ద్వారా తెలియచేశామని, క్రికెట్ పండుగ రానున్న తరుణంలో పెద్ద ఎత్తున ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ

ప్రకాశం బ్యారేజీపై 'వ్యూహం' షూటింగ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వివాదస్పద దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ తెరకెక్కిస్తున్న చిత్రం 'వ్యూహం . అజ్మల్, మానస కీలక పాత్రధారులుగా దాసరి కిరణ్‌కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ఆదివారం మధ్యాహ్నం ప్రకాశం బ్యారేజిపై చిత్రీకరించారు. ఈ సందర్భంగా రామ్‌గోపాల్ వర్మ మీడియాతో మాట్లాడుతూ వైయస్ మరణం దగ్గర నుంచి 'వ్యూహం' కథ మొదలవుతుందని చెప్పారు. రెండు భాగాలుగా చిత్రాన్ని విడుదల చేయబోతున్నామన్నారు. 'వైయస్ మరణం తరువాత పరిణామాలు, ఎవరి వ్యూహాలు ఎలా వేశారో ఇందులో చెబుతాం. వివేకానందరెడ్డి హత్య అంశం కూడా ఈ సినిమాలో ఉంది. ఆ హత్య కేసులో నిందితులను చూపిస్తా. భారతీరెడ్డిని నేను దగ్గరి నుంచి చూశా. జగన్‌తో పాటు భారతి పాత్ర కూడా ఉంటుంది. ఎవరేమి సినిమాలు తీసినా నాకు అనవసరం. నా పాయింట్ ఆఫ్ వ్యూలో సినిమా ఉంటుంది. ప్రస్తుతం ఆంధ్రాలో రాజకీయాలు ఆసక్తిగా ఉన్నాయి. అందులో ప్రధాన ఘట్టాలు సినిమాలో ఉన్నాయి. నేను జగన్‌కు అభిమానిని. కానీ ఎవరిపైనా నాకు ద్వేషం లేదు. జగన్‌పై నాకున్న అభిప్రాయాన్ని సినిమాగా చెబుతున్నా. నా సినిమా వెనుక దాసరి కిరణ్ తప్ప ఎవరూ లేరు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు పిలిచి అగిడినా దర్శకత్వం చేయను" అని అన్నారు.

రైల్వే ప్రైవేటీకరణను విరమించుకోవాలి

ఎఐఎల్‌ఆర్‌ఎస్‌ఎ డివిజనల్ సెక్రటరీ రామకృష్ణ

ప్రజాశక్తి - విజయవాడ : ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ (ఎఐఎల్‌ఆర్‌ఎస్‌ఎ) విజయవాడ డివిజనల్ కమిటీ ఆధ్వర్యంలో రన్నింగ్ కార్మికుల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ స్థానిక రైల్వే ఇనిస్టిట్యూట్‌లో ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ డివిజన్ సెక్రటరీ కె.రామకృష్ణ మాట్లాడుతూ... 1973 సమ్మె దిగ్విజయంగా జరిగిన సందర్భంగా ఆనాటి భారత ప్రభుత్వానికి, ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్‌కు మధ్యన 1973 ఆగస్టు 13న ఒక ఒప్పందం జరిగిందని, అప్పటి కేంద్ర రైల్వేమంత్రిగా ఉన్న ఎల్ఎన్ మిశ్రా ఆ ఒప్పంద వివరాలను 1973 ఆగస్టు 14న పార్లమెంట్‌లో ప్రకటించారని అన్నారు. అప్పటి నుంచి 1973 సంవత్సర సమ్మె రన్నింగ్ కార్మికులకు చారిత్రాత్మక విజయంగా పేర్కొనడం జరిగిందన్నారు. జరిగిన ఒప్పందం ప్రకారం నిర్దిష్టమైన 10 గంటల పని విధానం నిర్ణయించబడిందన్నారు. కానీ ఈ ఒప్పందానికి ముందు వరకు కూడా అపరిమిత పని గంటలు పని చేయాల్సి వచ్చేదన్నారు. ఈ సమ్మెలో పాల్గొన్న రన్నింగ్ కార్మికులను ఉద్యోగం నుంచి తొలగించబడిన ఉద్యోగులను తిరిగి నియమించే విధంగా ఒప్పందం కుదిరిందన్నారు. "ఈ 1973 ఎఐఎల్‌ఆర్‌ఎస్‌ఎ సమ్మె రైల్వే చరిత్రలో మొదటిది చివరిదిగా చరిత్ర పుటలలో నిలిచిపోయిందన్నారు.



ఉత్సవాలనుద్దేశించి మాట్లాడుతున్న రామకృష్ణ

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆ సమ్మెలో పాల్గొన్న 16 మంది సమ్మె వీరులందరికి విజయవాడ డివిజన్ స్థాయిలో భారీ స్థాయిలో సన్మానాన్ని చేయడం జరిగిందన్నారు. అనంతరం లోకో రన్నింగ్ స్టాఫ్ ప్రస్తుత సమస్యలపై, రైల్వే ప్రైవేటీకరణ, రైల్వే ప్రయాణికుల భద్రతపై వివిధ సంఘాల నాయకులతో, రైల్వే రన్నింగ్ కార్మికులతో సమావేశం జరిగిందన్నారు. డివిజన్ స్థాయిలో 539 లోకో రన్నింగ్ కేటగిరీ ఖాళీలు ,47 రన్నింగ్ సూపర్వైజర్ పోస్టులను తక్షణమే భర్తిచేయాలన్నారు. ప్రయాణికుల భద్రత దష్ట్యా క్రూ లింక్స్ ఖచ్చితంగా పాటించాలని కోరారు స్టాఫ్ కనీస అవసరాలు కోసం 30శాతం లీవ్ రిజర్వ్, 4 వారాంతపు (30గంటలు) సెలవులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో బ్రాంచ్ ప్రెసిడెంట్ బిసిఎస్‌రావు, నాయ కులు ఎం వెంకటేశన్, ఆర్‌వి రాము పాల్గొన్నారు.

ఉబ్బెకిస్తాన్‌లో వైద్య విద్యపై అవగాహన



అవగాహన కార్యక్రమంలో దివ్య రాజ్ రెడ్డి, తదితరులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఉబ్బెకిస్తాన్‌లో వైద్య విద్యను అభ్యసించే వారికోసం తాష్కెంట్ మెడికల్ అకాడ మి టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఆవిష్కరిం చినట్లు ఉబ్బెకిస్తాన్ భారత ప్రతినిధి డాక్టర్ దివ్య రాజ్ రెడ్డి తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఆదివారం ఉబ్బెకిస్తాన్ వైద్య విద్యపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాష్కెంట్ మెడికల్ అకాడమిలో వైద్య విద్యను చదవాలనుకునే భారతీయ విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో టీఎంఎ దక్షిణాసియా ప్రతినిధి కార్యాలయం ప్రారంభించారని దీని ద్వారా రూ.5 లక్షల వరకు స్కాలర్‌షిప్‌తనో స్పాట్ అడ్మిషన్లు కల్పించనున్నారని తెలిపారు. రాష్ట్ర భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు మాట్లాడుతూ నియో ఇనిస్టిట్యూట్ ద్వారా విద్యార్థులు తాష్కెంట్ మెడికల్ అకాడమి ద్వారా వైద్య విద్యను అభ్యసించే అవకాశం ఉందని తెలిపారు. చక్కటి విద్యా ప్రమాణాలతో అత్యుత్తమ అధ్యాపక బృందంతో వైద్య విద్యను చదువుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పూర్తిస్థాయి భారతీయ ఆహారంతో పాటు హాస్టల్ సదుపాయాలు, స్కాలర్‌షిప్‌లను కూడా అందిస్తుందని తెలిపారు. డాక్టర్ జాసూర్ బేగ్ మాట్లాడుతూ భారతీయ విద్యార్థులు మిగతా విద్యార్థులతో పోటీపడి చక్కగా రాణిస్తున్నారని అన్నారు. 600 మంది విద్యార్థులలో 100 మంది తెలుగు విద్యార్థులు తాష్కెంట్ మెడికల్ అకాడమిలో చదువుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అకాడమి అసిస్టెంట్ రెక్టార్ ఎస్.అక్రంజోన్ పలువురు యూనివర్శిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.